శనివారం 2 డిసెంబర్ 2023
https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

నాలుగేళ్ల జగన్‌రెడ్డి పాలనలో ప్రజలపై బాదుడు, పన్ను పోటు ప్రత్యక్షంగా చూశాం. పేదల్ని సుసంపన్నుల్ని చేయడమే లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి పని చేస్తోంది. గతంలోనూ అదే సంకల్పంతో పని చేసింది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని సవాల్ చేసి చూపించాం. అలాంటి పరిస్థితులు మళ్లీ సృష్టిస్తాం. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి నిత్యావసరాల ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. ధరలు, ఛార్జీలు నియంత్రణలో పెట్టి పేదలపై భారం లేని వ్యవస్థల్ని ఏర్పాటు చేస్తాం. – నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2944.6 కి.మీ.**

1-12-2023 నడిచిన దూరం: **18.2 కి.మీ.**

## చంద్రబాబుకు బ్రహ్మరథం!



- గన్నవరం నుంచి విజయవాడ వచ్చేందుకు 5 గంటలు
- దారిపొడవునా రోడ్లపైకి వచ్చి జనం జేజేలు
- పూలవర్షం కురిపించిన శివారు గ్రామాల ప్రజలు
- రోడ్డుపైకి వచ్చి సంఘీభావం తెలిపిన మహిళలు
- వాహనాలు నియంత్రించలేక ఇబ్బంది పడిన పోలీసులు

4

## మితిమీరిన అధికార దుర్వినియోగం, గాడితప్పిన వ్యవస్థలు



- ఓట్ల జాబితాలో భారీగా అక్రమాలు
- కక్ష సాధింపులపైనే రాష్ట్ర ప్రభుత్వ దృష్టి
- ప్రజాసమస్యలు పట్టని పాలకులు

2

పార్లమెంటులో ప్రస్తావించాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

## నాగార్జునసాగర్ వద్ద డ్రామా కోడికత్తిలాంటిదే!



6,7

- తెలంగాణా పోలింగ్ రోజే రైతులు గుర్తొచ్చారా జగన్?
- ఖేలో ఇండియా పేరుమార్చి ఆడుదాం ఆంధ్ర పేరుతో బిల్డప్
- జగన్‌కు భయం పట్టుకుంది... అందుకే పరదాల యాత్ర
- చంద్రబాబుకు అవినీతి మరక అంటించాలని చూశారు
- కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి దోచిందంతా కక్కిస్తాం
- టీడీపీ కేడర్ ను వేధించిన వారిని ఎక్కడున్నా వదలను
- కాకినాడ బహిరంగసభలో యువనేత నారా లోకేష్

## త్వరలో కార్యాచరణ ప్రకటిస్తా: చంద్రబాబు

**తెలుగు జాతి కోసం పనిచేసే శక్తినివ్వమని శ్రీవారిని ప్రార్థించా**

**తిరుమలలో శ్రీవారి దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడిన టీడీపీ అధినేత**

తిరుమల: తెలుగు జాతి ప్రపంచలో నెం.1 గా ఉండాలని, ఆ సంకల్పంతో పని చేస్తానని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... వెంకటేశ్వర స్వామి పాదాల చెంత పుట్టి అంచెలంచెలుగా ఎదిగి ప్రజా సేవకు అంకితమయ్యానన్నారు. వెంకటేశ్వర స్వామి మా ఇంటి దైవం, ఏ పనైనా ఆయన్ను తలచుకునే ప్రారంభిస్తా. 2003 శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో అలిపిరిలో నాపై దాడి జరిగినపుడు నాకు ఆ వెంకటేశ్వర స్వామి



ప్రాణ భిక్ష పెట్టారు. మొన్న నాకు కష్టం వచ్చినపుడు కూడా వెంకటేశ్వరస్వామికి మొక్కుకున్నా.

- మిగతా 2లో..

## అమెరికాలో అమానుషం!

**విద్యార్థిపై దారుణాలకు పాల్పడ్డ వైసీపీ నేత**

- 20 ఏళ్ల యువకుడికి ఏడు నెలలుగా చిత్రహింసలు
- చదువుకు సాయం పేరుతో ఇంటికి తీసుకొచ్చి వెట్టి చాకిరీ
- మరో ఇద్దరితో కలిసి రోజూ పైపులు, రాడ్లతో కొడుతూ రాక్షసానందం
- అగ్రరాజ్యం పోలీసుల అదుపులో వైసీపీ నేత సత్తారు వెంకటేష్ రెడ్డి, మరో ఇద్దరు
- కఠినమైన అభియోగాలపై కేసు నమోదు

9

**కపట సాక్షి**

## నిరుద్యోగంపై కపట సాక్షి దొంగ లెక్కలు

- ఆర్బీఐ లెక్కలంటూ మాయ నాటకం
- వాస్తవానికి ఏడు శాతానికి పైగా పెరిగిన నిరుద్యోగిత
- కొత్త నోటిఫికేషన్లు లేవు... కొత్త పరిశ్రమలు రావు
- ఉన్న పరిశ్రమలు కూడా పొరుగు రాష్ట్రాలకు
- స్వయం ఉపాధి పథకాలకు మంగళం
- ఉద్యోగ, ఉపాధి లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న యువత

10



## ఏపీకి తుపాను ముప్పు

- ఆగ్నేయ బంగాళాఖాతంలో బలపడిన వాయుగుండం
- 3వ తేదీకి తుపానుగా మారే అవకాశం
- 5న నెల్లూరు, మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం
- గంటకు 100 కి.మీ వేగంతో గాలులు... కుండపోత వర్షాలు
- ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరికి ఎల్లో అలర్ట్

2

**భావోద్వేగాలు రెచ్చగొడితే జరగబోయే పరిణామాలకు జగన్‌రెడ్డిదే బాధ్యత: దేవినేని**

10

## ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు బెయిల్‌పై
# విచారణ 6కి వాయిదా

అమరావతి: ఇన్నర్ రింగ్‌రోడ్డు(ఐఆర్ఆర్) అలైన్‌మెంట్ మార్పు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈనెల 6వ తేదీకి వాయిదాపడింది. చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం మధ్యాహ్నం ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. అడ్వకేట్ జనరల్ తరపున సీఐడీ న్యాయవాది దుష్యంత్‌రెడ్డి వాదించారు. డిసెంబర్ 6వ తేదీకి కేసువిచారణను వాయిదా వేయాలని కోర్టును కోరారు. దీంతో డిసెంబర్ 6కు కేసు విచారణను వాయిదా వేసినట్లు ఏపీ హైకోర్టు వెల్లడించింది.

## జగన్ డిశ్చార్జ్ పిటిషన్లపై కొలిక్కి వచ్చిన వాదనలు
# విచారణ డిసెంబర్ 15కు వాయిదా

హైదరాబాద్: ఏపీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో నాంపల్లి సీబీఐ కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. నిందితులకు సంబంధించిన 127డిశ్చార్జ్ పిటిషన్లపై వాదనలు కొలిక్కి వచ్చాయి. 11 సీబీఐ, 8ఈడీ కేసులకు సంబంధించి దాఖలు చేసిన ఛార్జిషీట్లలో నిందితులు వేసిన డిశ్చార్జ్ పిటిషన్లపై విచారణ చివరి దశకు వచ్చింది. లిఖితపూర్వక వాదనలు ఉంటే ఇవ్వాలని సీబీఐ కి,ఈడీ కి, నిందితులకు సీబీఐ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను న్యాయస్థానం డిసెంబర్ 15కు వాయిదా మేసింది.

## కృష్ణా జలాల వివాదం కేసు విచారణను
# జనవరి 12కు వాయిదా వేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: కృష్ణా జలాల వివాదం కేసు విచారణను జనవరి 12వ తేదీ వరకు సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు మరికొంత సమయం కావాలని కేంద్ర జలశక్తి శాఖ న్యాయవాది సుప్రీంకోర్టుకి తెలిపారు. కృష్ణా జలాలను ఏపీ, తెలంగాణ మధ్య పున: పంపిణీ బాద్యతలను కృష్ణ ట్రిబ్యునల్‌కు అప్పగిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వం సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం విచారిస్తోంది. ఈ కేసులో కౌంటర్‌దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి, తెలంగాణకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాలను పునః పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే.

# మరోసారి పోయిన రాష్ట్రం పరువు!

## ఏపీ క్యాపిటల్ బాండ్స్‌కు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో 'సీ' గ్రేడ్

అమరావతి: స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఏపీ పరువు మరోసారి పూర్తిగా పోయింది. ఏపీ క్యాపిటల్ బాండ్స్‌కు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో 'సీ' గ్రేడ్ కేటాయించారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు రేటింగ్ సంస్థలు నోట్‌పంపాయి. అక్యూట్ రేటింగ్ సంస్థ వీటిని హై రిస్క్‌తో కూడిన బాండ్స్‌గా పేర్కొంది. ఈ బాండ్స్‌కు చెల్లించాల్సిన రూ.14కోట్లు వడ్డీకూడా నెలరోజులు ఆలస్యంగా చెల్లించారని రేటింగ్ సంస్థ వెల్లడించింది. టీడీపీ అధినేత చంద్రబాబు సీఎంగా ఉన్న ప్పుడు అమరావతి క్యాపిటల్ బాండ్స్‌కు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో "ఏఏఏ" రేటింగ్ కేటాయించిన విషయం తెలిసిందే. గంటన్నరలోనే క్యాపిటల్ బాండ్స్‌ను మదుపరులు అప్పట్లోనే కొనుగోలుచేశారు. బాండ్లు ఓవర్‌సబ్‌స్క్రైబ్ అయ్యాయి. ప్రస్తుతం పరిస్థితి తల్లకిందులయింది. వైసీపీ ప్రభుత్వం సర్వీస్ అమౌంట్ కూడా సరిగా మెయింటేన్ చేయని పరి స్థితి నెలకొంది. దీంతో రేటింగ్ సంస్థలు బాండ్స్ రేటింగ్‌ను తగ్గిస్తూ వస్తున్నాయి. క్యాపిటల్ బాండ్స్ కొనుగోలు చేసిన మదుపరులు ప్రస్తుతం వీటికి సీ కేటగిరీ రేటింగ్ ఇవ్వడంతో కంగుతిన్నారు.

## త్వరలో కార్యాచరణ ప్రకటిస్తా: చంద్రబాబు

*(మొదటి పేజీ తరువాయి)*

మొదటగా ఆయన దర్శనం చేసుకున్న తర్వాతే మిగతా కార్యక్రమాలు చేపట్టాలి అని అనుకున్నా. త్వరలో కార్యాచరణ ప్రకటిస్తా. భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలనేది, అందులో తెలుగుజాతి నెం-1గా ఉండాలనేది నా ఆకాంక్ష. ప్రపంచంలోనే అత్యున్నత నాగరికత భారతదేశం సొంతం. అందులో తెలుగుజాతి ప్రత్యేకం. తెలుగు జాతి అగ్రస్థానంలో ఉండాలని స్వామిని కోరుకున్నా. తెలుగు జాతిని అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలనే నా సంకల్పానికి శక్తిని ప్రసాదించమని దేవున్ని ప్రార్థించా. నా కష్టసమయంలో తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలలోని తెలుగు ప్రజలు మద్దతుగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు. మనం చేసే పనులకు దైవసంకల్పం, సహకారం ఉండాలి అప్పుడే అవి విజయవంతం అవుతాయి అని చంద్రబాబునాయుడు అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీనేతలు కూడా చంద్రబాబుతో కలిసి దర్శనం చేసుకున్నారు.

## మిజోరం ఓట్ల లెక్కింపు తేదీ మార్పు

ఐజ్వాల్: ఈశాన్య రాష్ట్రం మిజోరం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు తేదీని కేంద్ర ఎన్నికల సంఘం మార్పుచేసింది. తెలంగాణ,రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలతోపాటుగా మిజో రంలోనూ డిసెంబర్ 3న(ఆదివారం) ఓట్ల లెక్కింపు చేపట్టాలని ఈసీ షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే, మిజోరంలో ఆదివారం కాకుండా ఇంకేదైనా రోజు ఓట్ల లెక్కింపు జరపాలని అక్కడి ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు వచ్చాయి. దీంతో, వారి విజ్ఞాపనల్ని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ఎన్నికల సంఘం ఓట్ల లెక్కింపు తేదీని డిసెంబర్ 4కు(సోమవారం) మార్పు చేసింది. మిగిలిన నాలుగు రాష్ట్రాల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో మాత్రం ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేసింది. మిజోరంలో 40అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 9న ఒకే విడతలో పోలింగ్ నిర్వహించిన విషయం తెలిసిందే.

# మితిమీరిన అధికార దుర్వినియోగం, గాడితప్పిన వ్యవస్థలు



అమరావతి: రాష్ట్రంలో అధికార దుర్వినియోగంతో వ్యవస్థలన్నీ గాడి తప్పిన విషయాన్ని పార్లమెంటులో ప్రస్తావించాలని టీడీపీ ఎంపీలకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. అదే విధంగా అన్ని రంగాల్లో విఫలమైన వైసీపీ ప్రభుత్వం ఓటర్ల జాబితాల్లో అక్రమాలకు పాల్పడి లబ్ధి పొందేందుకు చేస్తున్న కుటిల యత్నాలను కూడా పార్లమెంటు సాక్షిగా ఎండగట్టాలన్నారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో శనివారం సాయంత్రం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. రానున్న పార్లమెంట్ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించి ప్రస్తావించాల్సిన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. కేంద్రం పలు పథకాలకు విరివిగా నిధులు ఇస్తుందని...అయితే రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయకపోవడం వల్ల అనేక పథకాలు నిలిచిపోయాయని...దీని వల్ల అంతిమంగా రాష్ట్ర ప్రజలు నష్టపోయారని సమావేశం అభిప్రాయపడింది. రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయ కక్ష సాధింపులపై ఉన్న శ్రద్ధ నిధుల సద్వినియోగంపై లేదని నేతలు అన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నింటినీ అధికార పార్టీ చెప్పుచేతల్లో పెట్టుకుని నడిపిస్తున్న విధానాన్ని పార్లమెంట్ లో ప్రస్తావించాలని ఎంపీలకు పార్టీ అధినేత చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. అన్ని విధాలా విఫలమైన జగన్ ప్రభుత్వం ఓట్ల జాబితాలో అక్రమాల ద్వారా లబ్ధి పొందాలని చూస్తోందని, ఈ అంశంపై ఢిల్లీలో గళం వినిపించాలని ఎంపీలకు చంద్రబాబు సూచించారు. పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం, విభజన చట్టం హామీల సాధనలో విఫలమవడం వంటి అంశాలను లేవనెత్తాలని చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో ప్రస్తావన ద్వారా జగన్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఎంపీలు కింజరపు రామ్మోహన్ నాయుడు, కేశినేని నాని, కనకమేడల రవీంద్ర కుమార్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, టీడీపీ నేతలు నిమ్మల రామానాయుడు, కంభంపాటి రామ్మోహన్ రావు, టీడీ జనార్ధన్, గురజాల మాల్యాద్రి పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఆయన వెంట సతీమణి నారా భువనేశ్వరి ఉన్నారు. చంద్రబాబు దంపతులకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ దగ్గర టీటీడీ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. ధ్వజస్తంభానికి మొక్కుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో చంద్రబాబు దంపతులకు అర్చకులు వేదాశీర్వచనం పలికారు. శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మాజీ మంత్రి అమర్నాథరెడ్డి, పెద్ద సంఖ్యలో స్థానిక నేతలు చంద్రబాబు వెంట ఉన్నారు.








# ఏపీకి తుపాను ముప్పు

- ఆగ్నేయ బంగాళాఖాతంలో బలపడిన వాయుగుండం
- 3వ తేదీకి తుపానుగా మారే అవకాశం
- 5న నెల్లూరు, మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం
- గంటకు 100కి.మీ వేగంతో గాలులు... కుండపోత వర్షాలు
- ఏపీ, తమిళనాడు, పుదుచ్చేరికి ఎల్లో అలర్ట్

అమరావతి: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. ఇది శనివారం(2న) తీవ్ర వాయుగుండంగా మారుతుందని,ఆదివారం(3వ తేదీ)నాటికి తుపానుగా రూపాంతరం చెందుతుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. తుపానుగా మారితే దీని ప్రభావం దక్షిణ కోస్తాంధ్రపై అధికంగా ఉంటుందని... ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరిపైనా తుపాను ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు ఆయా ప్రాంతాలకు ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

ప్రస్తుతం వాయుగుండం ఆగ్నేయ బంగాళాఖాతంలో చెన్నైకి తూర్పు ఆగ్నేయ దిశగా 740కి.మీ, నెల్లూరుకు ఆగ్నేయంగా 860కి.మీ, బాపట్లకు ఆగ్నేయ దిశగా 930కి.మీ, మచిలీపట్నంకు ఆగ్నేయ దిశగా 910 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇదితుపానుగా మారిన అనంతరం డిసెంబరు 4వ తేదీ మధ్యాహ్నం దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు తీరాలకు చేరువలోకి వస్తుందని ఐఎండీ వివరించింది. ఈ నెల 5న నెల్లూరు, మచిలీపట్నం మధ్య తీరందాటే అవకాశం ఉందని వెల్లడించింది. ఇది తీరం దాటే సమయంలో 100 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని,కుండపోత వర్షాలు కురుస్తాయని తెలిపింది.




శనివారం ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని,అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం అనేకచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. 4న కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీవర్షాలు కురుస్తాయని వివరించింది. ఇక, దక్షిణ కోస్తాంధ్రపై తుపాను ప్రభావం తీవ్రంగా ఉంటుందని... 3,4 తేదీల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తన బులెటిన్‌లో స్పష్టం చేసింది.

డిసెంబరు 5న ఉత్తర కోస్తాంధ్రలో అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురుస్తాయమని పేర్కొంది. రాయలసీమలో డిసెంబరు 3,4 తేదీల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని... అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

శనివారం సాయంత్రం నుంచి కోస్తాంధ్రలో బలమైన గాలులు వీస్తాయని వివరించింది. కాగా, తుపానుగా మారితే దాన్ని 'మిచౌంగ్' అని పిలుస్తారు. ఈపేరును మయన్మార్ సూచించింది. మిచౌంగ్ అంటే 'శక్తిమంతుడు' అని అర్థం.

ఇలాఉంటే ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డితో కేంద్ర హెూంశాఖ కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ సమీక్ష నిర్వహించారు. ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ,తమిళనాడు, ఒడిశా, పుదుచ్చేరి సీఎస్‌లు, డీజీపీలతో కేంద్ర కేబినెట్ కార్యదర్శి సమీక్షించారు. ఏపీకి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూములను ఏర్పాటుచేశామని, తీరప్రాంత జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేసినట్టు సీఎస్ జవహర్‌రెడ్డి వెల్లడించారు. తుపాను ప్రభావంతో రాగల రెండు మూడురోజుల్లో దక్షిణకోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసిందని సీఎస్ వివరించారు. తీరప్రాంతాల్లో 100 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు కూడా వీచే అవకాశముందని తెలిపారు. మరోవైపు తీరప్రాంత జిల్లాల్లోని మత్స్యకారులెవరూ శనివారం ఉదయం నుంచి సముద్రంలో చేపలవేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేసినట్టు వివరించారు. అలాగే తీరప్రాంతాల్లో తుపాను నష్ట తీవ్రతను తగ్గించేందుకు ఎన్డీఆర్ఎఫ్. ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కూడా సన్నద్ధం చేస్తున్నట్టు తెలిపారు. అటు తూర్పు నౌకాదళకమాండ్ కూడా అత్యవసర సామగ్రి,నౌకలతో సిద్ధంగా ఉన్నట్టు వివరించారు.

తుపాను తీవ్రత ఎక్కువగా ఉండే జిల్లాల్లో పౌరసరఫరాల విభాగం ద్వారా నిత్యావసర సరకులు కూడా అందించేలా చర్యలు చేపట్టామన్నారు. నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖలను అప్రమత్తం చేసినట్టు సీఎస్ వివరించారు. ఏటిగట్లు, వంతెనలు తదితర ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్టు వివరించారు. రక్షిత మంచినీటి సరఫరా, విద్యుత్, టెలికం,మున్సిపల్, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులను కూడా పూర్తిగా అప్రమత్తం చేశామని చెప్పారు.

చైతన్యరథం

# యువగళం-జనవాణి

# 214వ రోజు




## 1-12-2023

**తిమ్మాపురం, కాకినాడ రూరల్ నియోజకవర్గం, కాకినాడ జిల్లా.**

**మిస్టర్ ద్వారంపూడి... మరో 3నెలల్లో నీకు రిటర్న్ గిఫ్ట్ ఖాయం... రాసిపెట్టుకో!**

ఈరోజు చొల్లంగిపేట నుంచి పాదయాత్ర ప్రారంభించాను. నభూతో నభవిష్యత్ అన్నవిధంగా కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గ ప్రజలు నాపై చూపిన అభిమానం మరువలేను. కాకినాడలో జవ్వాది సుదర్శన్ అనే పెద్దాయన నాతో మాట్లాడుతూ...బస్టాండ్ దగ్గర ఫ్లైఓవర్ వద్ద సాయంత్రమైతే గంజాయి అమ్ముతున్నారు. నా కొడుకు కూడా ఒకసారి గంజాయి తాగి ఇంటికిరాగా, గట్టిగా మందలించి మాన్పించాను. లాడ్జిల్లోకి నేరుగా తీసుకెళ్లి గంజాయి అమ్ముతున్నారు. ఎంతోమంది తల్లిదండ్రులు బిడ్డల భవిష్యత్ ఏమవుతుందోనని తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక గంజాయిని కట్టడిచేయాలని కోరాడు. కాకినాడ 4వ డివిజన్ కు చెందిన వానపల్లి పోలీసు అనే తమ్ముడు తన ఆవేదనను చెబుతూ... భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పార్టీనేతలతో కలిసి నేను కూడా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నా. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఉంటున్న ఏరియాలోకి వెళ్లామని మాపై దాడి చేశారు. ఈ దాడిలో నా కన్ను దెబ్బతింది. దాడి చేసిన వారిపై కేసు పెట్టకుండా నాపైనే రివర్స్ కేసు పెట్టి వేధిస్తున్నారు. వైసిపి నేతలు ఇంటిమీదకు వచ్చి నా భార్యను కూడా కొట్టారు. మాకు వ్యతిరేకంగా మాట్లాడితే చంపుతామని బెదిరించారని కన్నీళ్ల పర్యంతమయ్యాడు. అధికార మదం తలకెక్కి టిడిపి కేడర్ ను ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యే ద్వారంపూడికి ఈ సందర్భంగా నేను చెప్పేది ఒక్కటే. మరో 3నెలల్లో టిడిపి-జనసేన ప్రభుత్వం రాబోతోంది. నువ్వు కాకినాడలో ఉన్నా, కంబోడియాలో ఉన్నా లాక్కొచ్చి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం ఖాయం... రాసిపెట్టుకో.

పాదయాత్ర దారిలో కాకినాడ పర్లోపేటకు చెందిన పిల్లి లక్ష్మి తమ కష్టాలను చెబుతూ...మా వాడలో రోడ్లు సరిగా లేవు. నల్లమట్టి కావడంతో వర్షం వస్తే వీధి అంతా బురదమయమై ఇబ్బందులు పడుతున్నాం. మంచినీళ్లు కూడా సరిగా రావడం లేదు. చెత్త పన్నులు వసూలు చేస్తున్నారు కానీ డ్రైనేజీలు ఏర్పాటు చేయడం లేదు, చిన్నపిల్లలు రోగాల బారిన పడుతున్నారని వాపోయింది. కాకినాడ రూరల్ కు చెందిన ముగ్గు రామ్మూర్తి తమ సమస్యను చెబుతూ... మాకు జగన్మోహన్ పురం అనే కాలనీలో స్థలాలిచ్చి ఇల్లు కట్టిస్తామని చెప్పారు. అది బీచ్ కు ఎదురుగానే ఉంటుంది. ఇసుక నేలలు కావడంతో పిల్లర్లు కూడా సరిగా నిలబడవు. అయినా అక్కడ స్థలాలిచ్చి ఇల్లు కట్టిస్తామని చెప్పారు. మేము ఇల్లు నిర్మించుకోలేమని చెబితే కాంట్రాక్టరుకు ఇచ్చారు. ఆయన బేస్ మెంట్ లెవల్ కట్టి వదిలేశారు. డబ్బులున్న వాళ్లు సొంతంగానే నిర్మించుకుంటున్నారు. ఆర్థిక స్థోమత లేని మా లాంటి పేదలు ఏం చేయాలని ఆవేదన చెందాడు. ఆవాసయోగ్యం కాని భూముల్లో పేదలకు సెంటుపట్టాలిచ్చి వైసిపి దొంగలు రూ.7వేల కోట్లు కొట్టేశారు. జగన్మోసపురెడ్డి స్కీములన్నీ స్కాములకోసమే తప్ప తమపై ప్రేమతో కాదని రాష్ట్రప్రజలు గుర్తించాల్సి ఉంది.

కాకినాడలో కొందరు స్థానికులు సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అవినీతి లీలలను నాకు తెలియజేశారు. ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కాకినాడ సిటీని డ్రగ్స్, అవినీతి, భూకబ్జాలు, సెటిల్మెంట్స్, మద్యం అక్రమ రవాణా, పేకాట క్లబ్స్ కి అడ్డాగా మార్చేశాడు. గంజాయి, హెరాయిన్, డ్రగ్స్ అమ్మిస్తూ కోట్లు పోగేస్తున్నాడు. ఇళ్ల స్థలాల పేరుతో మడ అడవులు ధ్వంసం చేశాడు. సెంటు స్థలాల పేరుతో భారీ స్కామ్ కు పాల్పడ్డాడు. కాకినాడ స్మార్ట్ సిటీ నిధులు కాజేశాడు. శశికాంత్ నగర్ లో పార్కు కి చెందిన 2ఎకరాల భూమికి దొంగ పత్రాలు సృష్టించి బినామీలకు టిడిఆర్ బాండ్స్ ఇష్యూ చేసి రూ.130 కోట్లు కొట్టేసాడు. సూర్యారావు పేటలో 18 ఎకరాల భూమికి ఫోర్జరీ డాక్యుమెంట్స్ సృష్టించి కొట్టేసాడు. తండ్రి, తమ్ముడు ఆధ్వర్యంలో రేషన్ బియ్యాన్ని విదేశాలకు తరలించి వేల కోట్లు దోచుకుంటున్నారు. ఇసుక, మట్టి అక్రమ రవాణా ద్వారా పాపపు సొమ్ము పోగేస్తున్నాడు. పోర్టు ఎగుమతుల్లో కమీషన్లు, వ్యాపారస్తులను బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్నాడు. ఇక రూరల్ నియోజకవర్గంలో కాంట్రాక్టులన్నీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తండ్రి, తమ్ముడే బినామీపేర్లతో చేస్తున్నారు. నియోజకవర్గం పరిధిలో ఏ పని జరగాలన్నా వారికి కప్పం కట్టాల్సిందేనట. సెంటు స్థలాల పేరుతో భూముల కొనుగోలు నుండి లెవెలింగ్ వరకూ భారీ అవినీతికి పాల్పడ్డారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఆయిల్ కంపెనీలు, లారీ ట్యాంకర్ల యజమానులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు. కన్నబాబు తమ్ముడు వేధింపులు తట్టుకోలేక ఇటీవల డాక్టర్ కిరణ్ ఆత్మహత్య చేసుకున్నాడు. అభివృద్ధిని గాలికొదిలి అడ్డగోలుగా దోచుకుంటున్న వైసిపి ఎమ్మెల్యేల అవినీతిని ఎండగట్టేందుకే నేను యువగళం పాదయాత్ర ప్రారంభించాను... ప్రజలంతా నాతో గొంతు కలపండి.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

| ఇప్పటి వరకు నడిచిన దూరం: | శుక్రవారం నడిచిన దూరం: | 215వ రోజు |
|---|---|---|
| 2944.6 కి.మీ. | 18.2 కి.మీ. | 2-12-2023) పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం |

**ఉదయం**

8.00 - కాకినాడ రూరల్ తిమ్మాపురం యార్లగడ్డ గార్డెన్స్ నుంచి పాదయాత్ర ప్రారంభం.

10.00 - పవర జంక్షన్ వద్ద పాదయాత్ర పెద్దాపురం నియోజకవర్గంలోకి ప్రవేశం.

10.30 - చిత్రాడ వద్ద పాదయాత్ర పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశం.

10.40 - చిత్రాడ పంచాయితీ ఆఫీసు వద్ద స్థానికులతో సమావేశం.

10.50 - చిత్రాడ మీ సేవా కేంద్రం వద్ద అడ్వకేట్లతో సమావేశం.

12.00 - పిఠాపురం పాదగయ వద్ద భోజన విరామం.

**సాయంత్రం**

4.00 - పిఠాపురం పాదగయ వద్ద నుంచి పాదయాత్ర కొనసాగింపు.

4.10 - పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రైవేట్ టీచర్లతో సమావేశం.

4.20 - పిఠాపురం హాస్పటల్ వద్ద బిసి సామాజికవర్గీయులతో సమావేశం.

4.30 - పిఠాపురం అంబేద్కర్ సెంటర్‌లో ఎస్సీ సామాజికవర్గీయులతో సమావేశం.

4.40 - పిఠాపురం పాతబస్టాండు వద్ద టు వీలర్స్ మెకానిక్‌లు, ముస్లింలతో భేటీ.

4.45 - పిఠాపురం ఉప్పాడ జంక్షన్‌లో బహిరంగసభ, యువనేత లోకేష్ ప్రసంగం.

7.00 - పిఠాపురం లారీ యూనియన్ వద్ద అగ్రవర్ణ పేదలతో సమావేశం.

8.00 - నవకండ్రవాడలో స్థానికులతో సమావేశం.

8.45 - కొండెవరం ఎస్సీ కాలనీలో స్థానికులతో మాటామంతీ.

8.50 - కొత్త ఇసుకపల్లి సెంటర్‌లో ఎస్సీ సామాజికవర్గీయులతో భేటీ.

10.00 - యండపల్లి జంక్షన్‌లో స్థానికులతో మాటామంతీ.

10.15 - యండపల్లి జంక్షన్ వద్ విడిది కేంద్రంలో బస.

### జగన్ ఏపీ జనం రక్తం పీల్చుతుంటే..

## ఆయన అనుచరులు అమెరికాలో ఏపీ యువతపై శాడిజం చూపిస్తున్నారు: లోకేష్



అగ్రరాజ్యం అమెరికాలోని మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ లూయిస్ పరిధిలో ఒక విద్యార్థిపై ఏపీకి చెందిన సత్తారు వెంకటేశ్‌రెడ్డి, నిఖిల్, శ్రవణ్ అనే ముగ్గురు వ్యక్తులు దారుణమైన హింసకు పాల్పడగా, ఆ ముగ్గురిని అమెరికా పోలీసులు అరెస్ట్ చేశారు. వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. బాధిత విద్యార్థి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు. సైకో జగన్ ఆంధ్రప్రదేశ్ జనాల రక్తం పీల్చుతుంటే...ఆయన అనుచర పిల్ల సైకోలు ఏపీ యువతపై శాడిజం చూపిస్తున్నారని అన్నారు. ఏపీకి చెందిన 20 ఏళ్ల కుర్రాడికి బంగారు భవిష్యత్తును చూపించి, అమెరికాకు రప్పించి...అక్కడ కూడా తమ అధినేత జగన్ మాదిరే వైసీపీ నేత సత్తారు వెంకటేశ్‌రెడ్డి సైకోయిజం చూపించాడని మండిపడ్డారు. ఆ కుర్రాడిని తన ఇంట్లో బంధించి, కొట్టి, చిత్రహింసలపాలు చేశాడని అన్నారు. ఏపీలో అయితే బాధిత యువకుడిపైనే రివర్స్ కేసు పెట్టి, సీఐడీతో దర్యాప్తు చేయించేవారని దుయ్యబట్టారు. అమెరికా ప్రభుత్వం ముందు వైసీపీ సైకోల ఆటలు సాగలేదని...పిల్ల సైకోలు చట్టానికి చిక్కారని అన్నారు.

## రాష్ట్రానికి మంచి జరగడం తథ్యం

### అచ్చెన్నాయుడు ట్వీట్

తిరుమల పర్యటన సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన ట్వీట్‌కు స్పందనగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో "దేవుడి అభయం.. మీ బ్రాండ్ బలం.. ప్రజలే మన బలగం..అడ్డొచ్చిన వారిని సైకిల్ తొక్కుకుంటూ పోవడం ఖాయం.. రాష్ట్రానికి మంచిజరగడం తథ్యం సీబీఎన్ గారు" అని పేర్కొన్నారు.

## X COUNTER

### రాబోయే రోజుల్లో అంతా మంచే జరుగుతుంది!

శ్రీవారి అనుగ్రహం..ప్రజల ఆశీర్వాదం.. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి అంతామంచే జరుగుతుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు.ఆ మేరకు తిరుమల శ్రీవారి దర్శనం, విజయవాడలో ప్రజల స్వాగతం ఫోటోలతో ఎక్స్‌లో చంద్రబాబు ట్వీట్ చేశారు.


N Chandrababu Naidu
@ncbn
శ్రీవారి అనుగ్రహం.....ప్రజల ఆశీర్వాదం....రాబోయే రోజుల్లో రాష్ట్రానికి అంతా మంచే జరుగుతుంది.
Translate post

## నా ప్రార్థనలకు సమాధానం లభించింది..

**తిరుమల శ్రీవారి దర్శనానంతరం నారా భువనేశ్వరి వ్యాఖ్య**

**తన భర్త పక్కన లేకుండానే చివరిసారి స్వామిని దర్శించుకున్నానన్న భువనేశ్వరి**

**ఇప్పుడు ఇద్దరం కలిసి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నామని వ్యాఖ్య**



టీటీడీ అధినేత చంద్రబాబు తన సతీమణి భువనేశ్వరితో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానంతరం నారా భువనేశ్వరి ఎక్స్ వేదికగా స్పందించారు. తన భర్త పక్కన లేకుండానే స్వామి వారిని చివరి సారి దర్శించుకున్నానని ఆమె చెప్పారు. ఈ రోజు ఇద్దరం కలిసి శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నామని, స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నామని తెలిపారు. చివరిసారి స్వామి వారిని దర్శించుకున్నప్పుడు చెప్పుకున్న తన బాధలకు, తన ప్రార్థనలకు సమాధానం లభించినందుకు సంతోషంగా ఉందని చెప్పారు.

## కిలారి అవినీతికి అమాయకుడి బలి

**బాధ్యులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి**

**ఎక్స్ వేదికగా డిమాండ్ చేసిన ధూళిపాళ్ళ నరేంద్ర**

పొన్నూరు(చైతన్యరథం): వైసీపీ అడ్డగోలు మైనింగ్ మాఫియా కారణంగా ఎంతో మంది అమాయలు బలైపోతున్నారని, శుక్రవారం పొన్నూరు నియోజకవర్గంలోని చెబ్రోలు మండలం సుద్దపల్లి అక్రమ క్యారీలోని నీటి గుంతలో పడి తోట మహేష్ అనే యువకుడు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ సాగిస్తున్న అక్రమ మైనింగ్‌కారణంగా ఎంతో మంది ప్రమాదాల బారినపడి మృతి చెందడం దురదృష్టకరమని సుద్దపల్లిఅక్రమ క్యారీలో గల్లంతయిన తోట మహేష్ కుటుంబానికి న్యాయం చేయాలని బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ట్వీట్ చేశారు.


Dhulipalla Narendra Kumar
@DhulipallaNk
కిలారి అవినీతికి అమాయకుడి బలి..!

వైసీపీ ధనదాహానికి నిదర్శనం ఈ ఘటన
అడ్డగోలుగా తవ్వేసి ప్రజల ప్రాణాల మీదకు తెస్తారా..?

ఎమ్మెల్యే అక్రమ మైనింగ్ కు అమాయకులను బలిచేస్తారా..?

జరిగిన ఘోరానికి ఏం సమాధానం చెప్తారు..?

చేబ్రోలు మండలం సుద్దపల్లి అక్రమ క్వారీలో గల్లంతయిన తోట మహేష్ కుటుంబానికి న్యాయం చేయాలి..! బాధ్యులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి..!
#IdemKharmaManaRashtraniki
#MiningMafia #KiladiKilari
#AndhraPradesh

# చంద్రబాబుకు బ్రహ్మారథం!



**గన్నవరం నుంచి విజయవాడ వచ్చేందుకు 5 గంటలు**

**దారిపొడవునా రోడ్లపైకి వచ్చి జనం జేజేలు**

**పూలవర్షం కురిపించిన శివారు గ్రామాల ప్రజలు**

**రోడ్డుపైకి వచ్చి సంఘీభావం తెలిపిన మహిళలు**

**వాహనాలు నియంత్రించలేక ఇబ్బంది పడిన పోలీసులు**

తిరుమలలో శ్రీవారి దర్శనం చేసుకుని విజయవాడ చేరుకున్న టీడీపీ అధినేత చంద్రబాబుకు జనం బ్రహ్మారథం పట్టారు. ఆయన గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి విజయవాడ చేరుకునేందుకు 5 గంటల సమయం పట్టింది. గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి కేసరపల్లి గూడవల్లి, నిడమానూరు, ఎనికేపాడు, ప్రసాదంపాడులో చంద్రబాబుకు ప్రజలు నీరాజనాలు పట్టారు. రోడ్లు మీదకు వచ్చి చంద్రబాబుకు మహిళలు సంఘీభావం తెలిపారు. అడుగడుగునా పార్టీ నేతలు, కార్యకర్తలు చంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. మహిళలు భారీగా రోడ్డుపైకి వచ్చి టీడీపీ అధినేతకు సంఘీభావం ప్రకటించారు. వేలాది గా తరలివచ్చిన అభిమానులతో జాతీయ రహదారి కిటకిటలాడింది. చంద్రబాబు ను చూసేందుకు సాధారణ ప్రజలు, మహిళలు, దారిలోని వ్యాపారులు, వాహనదారులు ఉత్సహంగా పోటీలు పడ్డారు. ఇళ్ల నుంచి, కాలనీల నుంచి జనం వచ్చి చంద్రబాబుకు జేజేలు పలికారు. యువత భారీ బైక్ ర్యాలీతో చంద్రబాబును అనుసరించింది. చంద్రబాబు కారు డోర్ వద్ద నిలబడి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకెళ్లారు. ప్రసాదంపాడులో జన ఉత్సాహం ఉప్పొంగిపోయింది. చంద్రబాబును చూసేందుకు మహిళలు, ప్రజలు రోడ్లమీదకి పెద్ద ఎత్తున తరలివచ్చారు. చంద్రబాబుపై మహిళలు, తెలుగు తమ్ముళ్లు పూలవర్షం కురిపించారు. ఈ నేపథ్యంలో, వాహనాలు నియంత్రించలేక ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందిపడ్డారు. దాంతో, కాన్వాయ్ త్వరగా వెళ్లిపోవాలని పోలీసులు చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు వద్దకు స్వయంగా వెళ్లి కాన్వాయ్‌ని ముందుకు కదిలించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. పోలీసుల విజ్ఞప్తికి ఆయన సానుకూలంగా స్పందించినప్పటికీ పెద్ద సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి రావడంతో వావనాలు ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడింది.


























టీడీపీ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్, జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి జన్మదినం సందర్భంగా ఆయనకు శుక్రవారం పార్టీ అధినేత చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో మాల్యాద్రికి స్వీట్ తినిపించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎంపీలు కేశినేని నాని, రామ్మోహన్‌నాయుడు, టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు, పార్టీ సీనియర్ నేత టీడీ జనార్ధన్, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావు తదితరులు మాల్యాద్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# కాకినాడలో హోరెత్తించిన యువగళం పాదయాత్ర

**అడుగడుగునా యువనేతకు బ్రహ్మరథం పట్టిన జనం ● నేడు పిఠాపురం బహిరంగసభలో లోకేష్ ప్రసంగం**

కాకినాడ: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కాకినాడ నగరంలో దుమ్మురేపింది. యువగళం రాకతో కాకినాడ నగరం జనజాతరను తలపించింది. చొల్లంగిపేట నుంచి ప్రారంభమైన 214వ రోజు(శుక్రవారం) యువగళం పాదయాత్రకు కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించింది. కాకినాడ సినిమారోడ్డులో లోకేష్ పాదయాత్రకు కనివినీ ఎరుగని రీతిలో స్పందన లభించింది. యువనేత లోకేష్‌కు స్వాగతం పలుకుతూ నగర వీధుల్లో అడుగడుగునా జనసేన-టీడీపీ ఫ్లెక్సీలు వెలిశాయి. యువగళం జెండాలు చేతబూని టీడీపీ-జనసేన కార్యకర్తల ఘనస్వాగతం పలికారు. యువనేతను చూసేందుకు జనం భారీగా రోడ్లపైకి తరలివచ్చారు. మహిళలు హారతులతో నీరాజనాలు పట్టారు. సైకో పోవాలి - సైకిల్ రావాలంటూ నినాదాలతో నగర వీధులు హెూరెత్తాయి. కాకినాడ ఆనంద భారతి గ్రౌండ్ వద్ద క్రైస్తవ మతపెద్దలు యువనేతకు ఆశీర్వచనాలు అందించారు. నగరంలో వివిధ వర్గాల ప్రజలు యువనేతను కలుసుకొని తాము ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పుకున్నారు. మత్స్యకారులు, లారీ ఓనర్స్ అసోసియేన్ ప్రతినిధులు, న్యాయవాదులు, దళితులు, డ్వాక్రా మహిళలు, దివ్యాంగులు యువనేతను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. కాకినాడ చొల్లంగిపేట నుంచి ప్రారంభమైన పాదయాత్ర గురజనాపల్లి, ఎంఎస్ఎన్ చారిటీ, ఘాటీ సెంటర్, సినిమారోడ్డు, కల్పన సెంటర్, ఆనందభారతి గ్రౌండ్స్, వైఎస్సార్ బ్రిడ్జి, కోకిల సెంటర్, ఆర్ఎంసి గ్రౌండ్స్, నాగమల్లితోట, సర్పవరం జంక్షన్ మీదుగా తిమ్మాపురంలోని యార్లగడ్డ గార్డెన్స్ విడిది కేంద్రానికి చేరుకుంది. 214వ రోజు యువనేత లోకేష్ 18.2 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2944.6 కి.మీ. మేర పూర్తయింది. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం మధ్యాహ్నం పిఠాపురంలో జరిగే బహిరంగసభలో లోకేష్ ప్రసంగిస్తారు.





























# నాగార్జునసాగర్ వద్ద డ్రామా కోడికత్తిలాంటిదే!

- తెలంగాణా పోలింగ్ రోజే రైతులు గుర్తొచ్చారా జగన్?
- ఖేలో ఇండియా పేరుమార్చి ఆడుదాం ఆంధ్ర పేరుతో బిల్డప్
- జగన్‌కు భయం పట్టుకుంది...అందుకే పరదాల యాత్ర
- చంద్రబాబుకు అవినీతి మరక అంటించాలని చూశారు
- కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి దోచిందంతా కక్కిస్తాం
- టీడీపీ కేడర్ ను వేధించిన వారిని ఎక్కడున్నా వదలను
- కాకినాడ బహిరంగసభలో యువనేత నారా లోకేష్



కాకినాడ: కరవుతో రైతులు అల్లాడుతుంటే కనీసం సమీక్షకూడా చేయని జగన్‌కి తెలంగాణ పోలింగ్ రోజు రైతులు గుర్తొచ్చారు..సాగర్ ఆయకట్టు రైతులపై ప్రేమ పొంగి పొర్లింది, పోలీసుల్ని పంపి నాగార్జున సాగర్‌పై శాంతిభద్రతల సమస్య సృష్టించాడు. ఇదీ మరో కోడి కత్తి, బాబాయ్ గుండెపోటు డ్రామా లాంటిదేనని యువనేత నారా లోకేష్ దుయ్యబట్టారు. కాకినాడ రూరల్ సర్పవరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన భారీబహిరంగ సభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ జగన్‌కి భయం పట్టుకుందన్నారు.జగన్‌కి చంద్రబాబుని చూస్తే భయం, పవన్ కళ్యాణ్‌ని చూస్తే భయం,లోకేష్‌ని చూస్తే భయం. చంద్రబాబు భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం చేస్తే భయం, పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర చేస్తే భయం, లోకేష్ యువగళం పాదయాత్ర చేస్తే భయం. సొంత అమ్మనిచూసినా భయమే..సొంత చెల్లిని చూసినా భయమే. ఆఖరికి ప్రజల్ని చూసినా జగన్‌కి భయమే.. అందుకే పరదాలు కట్టుకొని దొంగలా వెళ్తాడు. తెలుగుదేశం ఘన చరిత్ర ఉన్న పార్టీ, వైసీపీ గజదొంగల పార్టీ అని లోకేష్ అన్నారు.

### కోడికత్తి వారియర్స్ అని పేరు పెట్టండి!

జగన్ ఐపీఎల్ టీము పెడతామంటున్నాడు..దీనికి కోడికత్తి వారియర్స్ అని పేరు పెడితే బాగుంటుంది.. సీనియర్ బ్యాట్స్‌మెన్ అవినాష్‌రెడ్డి,బెట్టింగ్‌స్టార్ అనిల్, అరగంట స్టార్ అంబటి,గంట స్టార్ అవంతి, ఆల్ రౌండర్ గోరంట్ల మాధవ్, రీల్‌స్టార్ భరత్, బూతుల స్టార్ కొడాలి నాని, పించ్ హిట్టర్ బియ్యం మధు. అబ్బో మామూలు టీము కాదు.ఈ మధ్య ప్రకటించిన అన్ని కార్యక్రమాలు తుస్సుమన్నాయి. ఇప్పుడో కొత్త స్కీం తెచ్చాడు దాని పేరు ఆడుదాం ఆంధ్రా అంట. నాలుగున్నర ఏళ్లుగా ప్రజల జీవితాలతో ఆడుకున్న జగన్ ఇపుడు ఆడుదాం ఆంధ్రాఅంటూ కొత్త డ్రామా మెదలెట్టాడు. నియోజకవర్గానికి ఓ ఇండోర్ స్టేడియం అన్నాడు. క్రికెట్ అకాడమీలు ఏర్పాటు చేస్తానని అన్నాడు. ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేదు. కానీ ప్లేయర్స్ నుండి జే ట్యాక్స్ వసూలు చేస్తున్నాడు. స్టేడియంలు, గ్రౌండుల్లో ప్రాక్టీస్ చేయడానికి, ఆడ్డానికి వచ్చినవాళ్లని ఫీజులు కట్టకపోతే రావొద్దంటూ తరిమేస్తున్నాడు ఈ జగన్. కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా కార్యక్రమానికి తెలుగుపేరు పెట్టి బిల్డప్ ఇస్తున్నాడని లోకేష్ విమర్శించారు.

### కేక పుట్టించిన కాకినాడ

కాకినాడ కేక పుట్టించింది. కాకినాడ రూరల్, టౌన్ నియోజకవర్గాల ప్రజలు, టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలకు నా అభినందనలు. కాకినాడ కాజా ఎంత స్వీట్ గా ఉంటుందో ఇక్కడ ప్రజలు అంత స్వీట్‌గా ఉంటారు. శ్రీ భావనారాయణస్వామి ఆలయం, జామియా మస్జీద్, చర్చ్ స్క్వేర్ ఉన్న పుణ్య భూమి కాకినాడ. గొప్ప చరిత్ర ఉన్న కాకినాడలో పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం. టీడీపీ కార్యకర్తలు, నాయకుల్ని ఇబ్బంది పెట్టినవారు కాకినాడలోఉన్నా కంబోడియా పారిపోయి నా పట్టుకొచ్చి లోపలేస్తా.చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులకు కూడా శిక్ష తప్పదని లోకేష్ హెచ్చరించారు.

### ఓటమి భయంతోనే చంద్రబాబు అరెస్టు

వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే చంద్రబాబుని అరెస్ట్ చేసాడు. న్యాయానికి సంకెళ్లు వేసాడు.. చంద్రబాబుని 53 రోజులు బంధించాడు. చంద్రబాబు చేసిన తప్పేంటి? ప్రజల తరపున పోరాడటం తప్పా? జగన్ చేసే తప్పులను ప్రశ్నించడం తప్పా? కుటుంబం కంటే ప్రజలే ఎక్కువ అనుకోని రాష్ట్రం కోసం కష్టపడటం తప్పా? లక్ష కోట్ల ప్రజాధనం దోచుకున్న దొంగ జగన్.. చంద్రబాబుకి అవినీతిమరక అంటించాలని ప్రయత్నించాడు. ముందు రూ.3వేల కోట్ల అవినీతి అన్నారు. తర్వాత 370కోట్లు అవినీతి అన్నారు, ఇప్పుడు 27 కోట్లు అంటున్నారు. అది కూడా పార్టీ అకౌంట్‌కి డబ్బులు వచ్చాయి అంటున్నారు. ఆ 27 కోట్లు ఏంటో తెలుసా.. మన పసుపు సైన్యం సభ్యత్వం తీసుకొని కట్టిన రుసుము. ఆరోపణలు తప్ప ఆధారాలు లేవని బెయిల్ ఇస్తూ హైకోర్టు తేల్చేసిందని లోకేష్ స్పష్టం చేశారు.

### చంద్రబాబుది ప్రజాబలం- జగన్ ది ధనబలం

జగన్ వ్యవస్థల్ని మ్యానేజ్ చేసి చంద్రబాబుని 53 రోజులు జైల్లో పెట్టినా ఆఖరికి నిజమే గెలిచింది. వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలు ఒక్కరు కూడా నమ్మలేదు. జగన్ ప్రిజనరీ... చంద్రబాబు అంటే విజనరీ. బాబుది ప్రజా బలం... జగన్ ది ధన బలం. బాబుకి ప్రజల పై నమ్మకం.. జగన్‌కి దొంగ ఓట్ల పై నమ్మకమని లోకేష్ ఎద్దేవా చేశారు.

### నాది జగన్ మాదిరి వీక్లీఆఫ్ యాత్రకాదు!

యువగళం పాదయాత్రకి జగన్ పాదయాత్రకి తేడా ఏంటో మీకు తెలియాలి. జగన్ పాదయాత్రకి ప్రతి వారం సెలవులే...కోర్టు వాయిదా పేరుతో హైదరాబాద్ వెళ్లి ప్యాలస్‌లో పడుకునేవాడు. కానీ మీ లోకేష్ యువగళానికి బ్రేకులు లేవు..శని, ఆదివారం సెలవులు లేవు, కోర్టు కేసులు లేవు, పండగలు లేవు. యువగళం ప్రజాగళంగా మారింది, అందుకే జగన్ పాదయాత్రను అడ్డుకోవడానికి అనేక ప్రయత్నాలు చేసాడు. పోలీసుల్ని పంపి నన్ను అడ్డుకున్నాడు, నా మైక్ వెహికల్ సీజ్ చేసారు, నా మైక్ పట్టుకెళ్లిపోయారు, నేను నిలబడిన స్టూల్ కూడా తీసుకుపోయారు. జీఓ.1 తెచ్చినప్పుడే జగన్‌కి చెప్పా మడిచి ఎక్కడ పెట్టుకుంటావో పెట్టుకో యువగళం ఆగదు అని. ఆ తరువాత పిల్ల సైకోలను పంపి రాళ్లు, గుడ్లు వేయించాడు... మన వాళ్లు గట్టిగా తన్ని, కట్లు కట్టి పంపారని లోకేష్ అన్నారు.

### మా గొంతు నొక్కేవాడు ఇంకా పుట్టలేదు!

జగన్ ది రాజారెడ్డి రాజ్యాంగం.. నాది అంబేద్కర్ రాజ్యాంగం.జగన్ ది తాత ఇచ్చిన అహంకారం.. నాది తాత ఇచ్చిన గొంతు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఇచ్చిన గొంతు నొక్కే వాడు ఇంకా ఈ భూమి మీద పుట్టలేదు.ఏమి పీకలేక జగన్ చంద్రబాబుని అరెస్ట్‌చేసి నన్ను ఆపాడు. అయినా యువగళం ఆగదు.. తాడేపల్లి ప్యాలస్ గోడలు బద్దలు కొడతాం. సాగనిస్తే పాదయాత్ర...అడ్డుకుంటే వైసీపీకి శవయాత్ర.జగన్‌ని చూస్తే పిట్టలదొరగుర్తొస్తాడని లోకేష్ అన్నారు.

### ఇసుకలో బొక్కింది రూ.5400 కోట్లు!

జగన్ రోజూ పందికొక్కులా ఇసుక తింటున్నాడు. టీడీపీ హయాంలో ట్రాక్టర్ ఇసుక రూ. 1500, జగన్ హయాంలో ట్రాక్టర్ ఇసుక రూ.5000. రోజుకి ఇసుక దోపిడీ లో జగన్ వాటా ఎంతో తెలుసా రూ. 3 కోట్లు, నెలకి రూ.90కోట్లు, సంవత్సరానికి రూ.1080 కోట్లు. ఐదేళ్లలో జగన్ భవననిర్మాణ కార్మికుల పొట్టకొట్టి సంపాదించిన ఇసుక ఆదాయం ఎంతో తెలుసా రూ.5,400 కోట్లు. జగనాసురుడి ఇసుక దాహానికి ఏకంగా అన్నమయ్య ప్రాజెక్టే కొట్టుకుపోయింది. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయి. కరువు-జగన్ కవల పిల్లలు. జగన్ ది దరిద్ర పాదం. 122 ఏళ్లలో ఎప్పుడూ లేని కరువు రాష్ట్రాన్ని శనిలా పట్టిపీడిస్తోంది. సాగునీరు లేక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని లోకేష్ విమర్శించారు.

### కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. జగన్‌కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్‌లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ వెయ్యటం కాదు. కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జగన్ కట్టింగ్ మాస్టర్. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న బీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్ అని లోకేష్ విమర్శించారు.

### మహిళల డబ్బు కొట్టేసిన జగన్

జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45ఏళ్లకే బీసీ, ఎస్సీ,ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు రూ.2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడు. 2వేల కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించారు. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి: 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం: ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3) దీపం పథకం: ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4)ఉచిత ప్రయాణం: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.

### యువగళం నిధితో ఆదుకుంటాం

జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బకొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, డీఎస్సీ లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జీఓ 77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### ప్రతిఏటా జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం

టీడీపీ-జనసేన అధికారంలోకివచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం. జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టీడీపీ మీకు అండగా ఉంటుంది. రైతుల బాధలు చూసాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న దాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని లోకేష్ చెప్పారు.

### ఉద్యోగులు, పోలీసులకూ ఎగనామం

జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జీపీఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4 సరెండర్స్ లీవులు, 8 టీఏ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జీపీఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జీపీఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది. ఇప్పుడు ఏకంగా పోలీసులకు ఇచ్చే అలవెన్స్ కూడా కోతపెట్టాడు. 15 శాతం అలవెన్స్ కట్ చేసాడు. ఎస్ఐ కి 10 వేలు, హెడ్ కానిస్టేబుల్‌కి 8 వేలు, కానిస్టేబుల్‌కి 6 వేలు కట్ చేసాడు. జగన్ తెచ్చిన జీఓ 79 రద్దు చేస్తాం. అలవెన్స్ యథాతథంగా ఇస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

### బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. బీసీ బాలుడు అమర్నాథ్ గౌడ్‌ని పెట్రోల్ పోసి చంపేసారు. సైకో పాలనలో 26వేల మంది బీసీలపై అక్రమ కేసులు పెట్టారు. నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు బీసీలకు ఇచ్చారు.టీడీపీ-జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు ఇస్తాం. బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. మైనారిటీల్లో అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజీరా. ఇలా ఎంతో మంది బలయ్యారు. మైనార్టీలకు ఉన్న అన్నిసంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధికి నిధులు కూడా ఇవ్వడం లేదు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### దళితులను వేధించేవారిపై కఠిన చర్యలు

డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి కొవ్వూరులో మహేంద్ర వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి వైసీపీ నాయకులకు జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసాడు. టీడీపీ-జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం.జగన్ రద్దుచేసిన 27దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగిప్రారంభిస్తామని లోకేష్ చెప్పారు.

### రూరల్ లో అవినీతి ఫుల్!

కాకినాడ రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని కన్నబాబుని ప్రజలు గెలిపించారు. అదృష్టం బాగుండి ఆయన మంత్రి కూడా అయ్యారు.

- మిగతా వివరాలు 7వ పేజీలో

# నాగార్జునసాగర్ వద్ద డ్రామా కోడికత్తిలాంటిదే!



(6వ పేజీ తరువాయి)

కాకినాడ రూరల్ నియోజకవర్గం ఏమైనా అభివృద్ధి చెందిందా? మీ జీవితాలు ఏమైనా మారాయా? కాకినాడ రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి నిల్లు..అవినీతి ఫుల్లు. అవినీతి లో జగన్‌ని మించిపోయేసరికి కన్నబాబు మంత్రి పదవి పోయింది. అందుకే ఆయన పేరు మార్చాను. కరప్షన్ కన్న. నియోజకవర్గాన్ని కేకులా కోసి కుటుంబ సభ్యులకు పంచేసారు. నియోజకవర్గంలో కాంట్రాక్టులన్నీ కరప్షన్ కన్న తండ్రి, తమ్ముడే చేస్తున్నారు. నియోజకవర్గం లో ఏ పని జరగాలి అన్నా కన్నబాబు తండ్రికో, తమ్ముడుకో కప్పం కట్టాల్సిందే. సెంటు స్థలాల పేరుతో భారీ అవినీతి కి పాల్పడ్డారు. భూముల కొనుగోలు నుండి లెవెలింగ్ వరకూ డబ్బులు కొట్టేసారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే వారిని వేధిస్తున్నారు. ఎకరానికి ఇంత అని వసూలు చేస్తున్నారు. ఆయిల్ కంపెనీలు, లారీ ట్యాంకర్ల యజమానులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారు. కరప్షన్ కన్న తమ్ముడు వేధింపులు తట్టుకోలేక ఈ మధ్యే డాక్టర్ కిరణ్ ఆత్మహత్య చేసుకున్నాడు. కాకినాడ రూరల్ కి అనేక హామీలు ఇచ్చి జగన్, కన్నబాబు మర్చిపోయారు. కరపలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు జగన్ హామీ ఇచ్చి మర్చిపోయాడు. కాకినాడ రూరల్ పరిధిలోకి వచ్చే కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చి మర్చిపోయారని లోకేష్ విమర్శించారు.

### ఎత్తిపోతల పథకాలు పూర్తిచేస్తాం

టీడీపీ హయాంలో వేములవాడలో రెండు, పెద్దాపురం పాడులో ఒకటి ఎత్తిపోతల పథకాలకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాం. వైసీపీ ప్రభుత్వం ఆ పనులు ఆపేసింది. టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందిస్తాం. టీడీపీ హయాంలో కొంగోడు గ్రామంలో ఎత్తిపోతల పథకం, కాలువ పై బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తే వైసీపీ ప్రభుత్వం ఆపేసింది. టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందిస్తాం. రూరల్ లో ఆరు గ్రామాలకు ఎన్నికలు నిర్వహించడం లేదు. ప్రత్యేకాధికారుల పాలనలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ గ్రామాలను అభివృద్ధి చేస్తాం. సమస్యను పరిష్కరిస్తామని లోకేష్ చెప్పారు.

### కాకినాడ రూరల్ ను అభివృద్ధి చేస్తాం!

టీడీపీ హయాంలో 50 కోట్లతో ఎన్టీఆర్ బీచ్ అభివృద్ధి చేసాం. ఇప్పుడు వైసీపీ దానిని మూసేసింది. తిరిగి దానిని ప్రారంభిస్తాం. కాలువలు ఆధునీకరణ లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే కాలువలు ఆదునీకరిస్తాం. ప్రభుత్వ గర్ల్స్ కాలేజ్ లో కనీస మౌలిక వసతులు లేవు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మౌలిక వసతులు కల్పిస్తాం. కాకినాడ రూరల్ లో ఉన్న తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. కాకినాడ రూరల్ లో రోడ్లు ఘోరంగా





ఉన్నాయి. కొత్త రోడ్లు వేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### కాకినాడను దోచేస్తున్న ద్వారంపూడి

కాకినాడ సిటీని అభివృద్ధి చేస్తారని ఎమ్మెల్యే గా ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని గెలిపించారు. కాకినాడ సిటీ ఏమైనా అభివృద్ధి చెందిందా? చంద్రశేఖర్ రెడ్డి కుటుంబం మాత్రం బాగా అభివృద్ధి చెందింది. కాకినాడ సిటీని డ్రగ్స్, అవినీతి, భూకబ్జాలు, సెటిల్మెంట్స్, మద్యం అక్రమ రవాణా, పేకాట క్లబ్స్ కి అడ్డాగా మార్చేశాడు చంద్రశేఖర్ రెడ్డి. అహంకారానికి ప్యాంటు, షర్ట్ వేస్తే అచ్చం చంద్రశేఖర్ రెడ్డిలానే ఉంటుంది. అందుకే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పేరు మార్చాను దోపిడీ శేఖర్. గంజాయి, హెరాయిన్ డ్రగ్స్ అమ్మిస్తూ కోట్ల రూపాయలు దోపిడీ చేస్తున్నాడు. మున్సిపాలిటీ, స్మార్ట్ సిటీ నిధులు కాజేసాడు. ఇళ్ల స్థలాల పేరుతో మడ అడవులు ధ్వంసం చేసాబని లోకేష్ విమర్శించారు.

### వందలకోట్ల భూములు స్వాహా

శశికాంత్ నగర్ లో పార్కు కి చెందిన 2 ఎకరాల భూమికి దొంగ పత్రాలు సృష్టించి బినామీలకు టీడీఆర్ బాండ్లు ఇష్యూ చేసి రూ.130 కోట్లు కొట్టేసాడు. కాకినాడ సూర్యారావుపేట లో 18 ఎకరాల భూమికి ఫోర్జరీ డాక్యుమెంట్స్ సృష్టించి కొట్టేసాడు. సెంటు స్థలాల పేరుతో భారీ స్కామ్ కు పాల్పడ్డాడు. తండ్రి, తమ్ముడు ఆధ్వర్యంలో రేషన్ బియ్యాన్ని ఇతర దేశాలకు అమ్మి కోట్లు కొట్టేస్తున్నారు. ఇసుక, మట్టి అక్రమ రవాణా పాపపు సొమ్ము పోగేస్తున్నాడు. కార్పొరేషన్ నిధుల దోపిడీ, మార్కెట్ షాపుల్లో వసూళ్లు. పోర్ట్ ఎగుమతుల్లో కమిషన్లు, వ్యాపారస్తులను బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్నాడు. జగన్ కి బినామీ దోపిడీ శేఖర్. అధికారంలోకి వచ్చాక దోపిడీ చంద్రశేఖర్ రెడ్డి తిన్నది మొత్తం కక్కిస్తామని లోకేష్ స్పష్టం చేశారు.


### జగన్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

జగన్ కాకినాడ సిటీ కి అనేక హామీలు ఇచ్చాడు. టిడ్కో ఇళ్లు ఉచితంగా ఇస్తామని అన్నాడు. 10 వేల ఇళ్లు కట్టిస్తా అన్నాడు. పోర్టు కార్మికులకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తానని అన్నాడు. సిటీ కి దూరంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు అన్నాడు. ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేదు. టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే పేదలకు ఇళ్లు కట్టిస్తాం. భూకబ్జాలకు గురైన స్థలాలు అసలైన యజమానులకు ఇస్తాం. భూకబ్జాలు, సెటిల్మెంట్స్, పేకాట క్లబ్బులు, డ్రగ్స్ నుండి యువతను కాపాడతామని లోకేష్ చెప్పారు.

### యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం

మళ్లీ కాకినాడ అభివృద్ధి చెందాలి అంటే టీడీపీ - జనసేన ప్రభుత్వం రావాలి. యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. మత్స్యకారులకు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఎమ్మెల్యేలుగా ఉన్న పిల్లి అన్నంత లక్ష్మి, కొండబాబు కాకినాడ ను అభివృద్ధి చేసారు. పేదలకు ఇళ్లు, తాగు, సాగునీటి ప్రాజెక్టులు, సీసీ రోడ్లు, అంగన్వాడీ భవనాలు, కమ్యూనిటీ భవనాలు ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టారని లోకేష్ చెప్పారు.







# అభివృద్ధికి దూరంగా మత్స్యకార ప్రాంతాలు:

## కాకినాడ మత్స్యకారులు

కాకినాడ బాలయోగి విగ్రహం వద్ద మత్స్యకారులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వేటకు వెళ్లే మత్స్యకారులకు కూలీ గిట్టుబాటు కావడం లేదు. డీజిల్ పై సబ్సిడీ పెంచి ఆదుకోవాలి. మత్స్యకారులకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు పూర్తిగా అందడం లేదు. మత్స్యకార ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. మత్స్యకారుల వ్యాపారాలకు అనువైన మార్కెట్ షెడ్లు లేవు. యువతకు ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్నారు. వేటకు వెళ్లి గల్లంతైన వారి కుటుంబాలకు పరిహారం పెంచాలి. దూర ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చదివే విద్యార్థులకు రెండు పూటలా బస్సు సౌకర్యం కల్పించాలి.

### మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

కాకినాడలో అత్యధిక జనాభా కలిగిన మత్స్యకారుల సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం గాలికొదిలేసింది. కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఎటువంటి నిధులు కేటాయించకుండా తీవ్రంగా దగాచేసింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం కింద మత్స్యకారులకు సబ్సిడీపై బోట్లు, వలలు, ఇతర పనిముట్లు అందజేశాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక మత్స్య సంపదను అమ్ముకునేందుకు అనువైన షెడ్లు ఏర్పాటు చేస్తాం. కాకినాడలో మత్స్యకారుల పిల్లల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటుచేస్తాం. మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపర్చి స్థానిక మత్స్యకార యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# రాజకీయాల్లోకి రావాలనుకునే అమ్మాయిలకు అనిత, అనురాధ ఆదర్శం

**ఎన్ని ఇబ్బందులొచ్చినా తట్టుకోని నిలబడ్డారు ● విద్యార్థినులతో నారా లోకేష్**

అమలాపురం, చైతన్యరథం: రాజకీయాల్లోకి రావాలనుకునే అమ్మాయిలకు తెలుగు మహిళా నాయకురాళ్లు వంగలపూడి అనిత, పంచుమర్తి అనురాధ ఆదర్శమని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఇటీవల అమలాపురంలో నిర్వహించిన యువతతో ముఖాముఖి కార్యక్రమంలో ఒక విద్యార్థిని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ యువత రాజకీయాల్లోకి రావాలని, అయితే ఇది అంత సులువయిన ప్రదేశం కాదని, పోరాటం చేయాల్సి ఉంటుందని అన్నారు. తన కాలేజీ నాటి ఫోటోలను తీసుకువచ్చి ఇప్పుడు అసెంబ్లీలో చూపించి ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారన్నారు. అదే విధంగా తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధలను కూడా ఎంతో ఇబ్బంది పెట్టారని, ఎంతగానో ట్రోల్ చేశారని, కానీ వారు భయపడలేదని చెప్పారు. వారు నమ్మిన దాని కోసం పోరాటం చేస్తున్నారని, ఇద్దరూ ఫైర్‌బ్రాండ్స్ అని, మైకు పట్టుకుంటే ప్రభుత్వాన్ని ఉతికి ఆరేస్తారని అన్నారు. వీరిద్దరూ అసలు భయపడలేదని, ఏ సంకల్పంతో అయితే రాజకీయాల్లోకి వచ్చారో అదే సంకల్పంతో పోరాడుతున్నారని అన్నారు. రాజకీయాల్లో రావాలనుకునే అమ్మాయిలు కూడా వీరిద్దరి మాదిరి సంకల్పంతో ముందుకు రావాలని నారా లోకేష్ కోరారు.



# ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టవిరుద్ధం: కాకినాడ న్యాయవాదులు

కాకినాడ సంతచెరువు సెంటర్‌లో కాకినాడ న్యాయవాదులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్ట వ్యతిరేకమైనది. ఈ చట్టం వల్ల ప్రజల ప్రైవేటు ఆస్తులకు రక్షణ కరువవుతుంది. ఈ చట్టం న్యాయ విరుద్ధమైనది,చట్టం ముసుగులో ప్రభుత్వం మరో భూదందాకు తెరలేపింది. మీరు అధికారంలోకి వచ్చాక ఈచట్టాన్ని రద్దు చేయాల్సింది కోరుతున్నాము. జూనియర్ న్యాయవాదులు దయనీయస్థితిలో ఉన్నారు. జగన్ ప్రభుత్వం లా నేస్తం కింద నెలకు రూ.5 వేలరూపాయలు ఇస్తామని చెప్పి,ఆరు నెలలకు ఒకసారి మాత్రమే అరకొరగా నిధులు విడుదల చేస్తోంది. లా నేస్తం మొత్తాన్ని రూ.8వేలకు పెంచి,అర్హులైన ప్రతి ఒక్కరికీ అమలుచేయాలి. జూనియర్ న్యాయవాదులకు జీవిత బీమా కల్పించి ఆదుకోవాలి.

### చట్టవిరుద్ధమైన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దుచేస్తాం

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అడ్డగోలు చట్టాలతో భూదోపిడీని వ్యవస్థీకృతం చేయాలని చూస్తోంది. ప్రజల ఆస్తులను కొట్టేసేందుకే ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ తెచ్చింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చట్టవిరుద్ధమైన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దుచేస్తాం. జూనియర్ న్యాయవాదులకు క్రమం తప్పకుండా భృతితోపాటు జీవితబీమా సౌకర్యం కల్పిస్తామని లోకేష్ చెప్పారు.

# పన్నుల పెంపుతో దోపిడీ

## లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

కాకినాడ ఘాటీ సెంటర్‌లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లారీ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రవాణా అధికారులు గ్రీన్ ట్యాక్స్, రోడ్ ట్యాక్స్, ఇన్సూరెన్స్ రూపాల్లో రవాణా వాహనాల యజమానులను దోచేస్తున్నారు.రైత్వారీ లోడ్‌లకు కూడాఏదో ఒక కారణంచూపి రూ.30వేలు జరిమానా విధిస్తున్నారు. డీజిల్ ధరలు పెరుగుదల, కిరాయి ధరలు తక్కువ అవ్వడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నాం. కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి టీడీపీకి చెందిన లారీ ఓనర్లకు సంఘం సభ్యత్వం తీసేసి వేధిస్తున్నాడు. మీరు అధికారంలోకి వచ్చాక లారీ ఓనర్లను ఆదుకోవాలి.

### పెంచిన పన్నులను సమీక్షించి ఉపశమనం కలిగిస్తాం

జగన్మోహన్‌రెడ్డి దోపిడీ పాలన కారణంగా రవాణారంగం సంక్షోభంలో కూరుకుపోయింది. ఇదివరకెన్నడూ లేనివిధంగా అడ్డగోలుగా ట్యాక్సులు పెంచడంతో ఓనర్లు డ్రైవర్లుగా మారిపోయారు. టీడీపీ అధికారంలోకివచ్చాక వైసీపీ ప్రభుత్వంలో పెంచిన పన్నులను సమీక్షించి లారీ ఓనర్లకు ఉపశమనం కలిగిస్తాం.లారీఓనర్స్ యూనియన్‌లో రాజకీయ జోక్యానికి చెక్‌పెడతాం, యూనియన్లలో తలదూర్చి ఇబ్బందులకు గురిచేసే దోపిడీ దొంగలకు షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తాం. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా వాహనాలపై ఆంక్షలను తొలగిస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు.



# ట్యాక్సులు అడ్డగోలుగా పెంచేశారు: మినీవ్యాన్ ఓనర్స్ యూనియన్ ప్రతినిధులు

కాకినాడ సినిమారోడ్డులో మినీ వ్యాన్ ఓనర్స్ యూనియన్ ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మేం నష్టాల ఊబిలో కూరుకుపోయాం. రోడ్లు పాడైపోయి వాహనాలు దెబ్బతిని తరచూ రిపేర్లువస్తున్నాయి. గత నాలుగేళ్లుగా మినీవ్యాన్లపై ట్యాక్సులు అడ్డగోలుగా పెంచి దోచేస్తున్నారు. గతంలో రూ.3 వేలు ఉండే ట్యాక్స్‌ను రూ.3,600కు పెంచారు. గ్రీన్ ట్యాక్స్ టీడీపీ పాలనలో రూ.200 ఉండేది. వైసీపీ సర్కార్ రూ.6 వేలకు పెంచింది. ఓవర్ లోడ్ ట్యాక్స్ టన్నుకు గతంలో రూ.2వేలు ఉండేది.. నేడు రూ.20వేలకు పెంచారు. మీరు అధికారంలోకి వచ్చాక ట్యాక్సులు తగ్గించి మినీ వ్యాన్ ఓనర్లను ఆదుకోవాలి.

### గ్రీన్ ట్యాక్స్, ఓవర్ లోడ్ ట్యాక్స్ తగ్గిస్తాం

జగన్మోహన్‌రెడ్డి ప్రజల రక్తంతాగే జలగలా తయారై పన్నుమీదపన్నులతో మోయలేని భారం మోపుతున్నాడు. జగన్ సీఎం అయ్యాక రవాణా రంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీశాడు. డీజిల్ ధరలు,ట్యాక్సులు ఇష్టారాజ్యంగా పెంచి వేధిస్తున్నాడు. రోడ్లన్నింటినీ గుంతలమయంగా మారినా నాలుగున్నరేళ్లుగా తట్టెడు మట్టికూడా పోయడం లేదు. మేం అధికారంలోకి వచ్చాక గ్రీన్ ట్యాక్స్, ఓవర్ లోడ్ ట్యాక్స్ తగ్గిస్తాం. పాడైపోయిన రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు నిర్మిస్తామని లోకేష్ చెప్పారు.

# దివ్యాంగుల హక్కుల చట్టం అమలు చేయాలి

## - దివ్యాంగుల జేఏసీ ప్రతినిధులు



కాకినాడ కోకిల సెంటర్‌లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా దివ్యాంగుల జేఏసీ ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి, ఇందుకోసం కమిషన్‌ను నియమించాలి. పేదరిక నిర్మూలన పథకాల్లో 10శాతం మాకు రిజర్వేషన్ కేటాయించాలి. దివ్యాంగులకు సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలి. ఏ విధమైన అడ్డంకులు లేకుండా 3ఏళ్లు పైబడిన దివ్యాంగులకు పదోన్నతులు ఇవ్వాలి. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6వేలకు పెంచాలి. దివ్యాంగుల వసతిగృహాల్లో మెస్ చార్జీలు పెంచాలి. చంద్రన్న పెళ్లికానుకను తక్షణం అమలు చేయాలి. దివ్యాంగులకు విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించాలి. మండల స్థాయిలో మానసిక వైకల్యంగల వారికి వైద్యుడిని నియమించాలి. దివ్యాంగులకు ప్రైవేట్ కంపెనీల్లో కూడా ఉద్యోగావకాశాలు కల్పించాలి. పంచాయతీ నుండి ఎంపీ స్థాయి వరకు దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ అమలు చేయాలి. దివ్యాంగులపై జరుగుతున్న దాడులు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి.

### చట్టం అమలుకు చర్యలు తీసుకుంటాం

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశాడు. దివ్యాంగులపై కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నాడు.గత నాలుగున్నరేళ్లలో ఒక్కరికి కూడా మూడు చక్రాల మోటార్ సైకిల్, పనిముట్లు ఇవ్వలేదు. స్వయం ఉపాధికి సంబంధించిన సబ్సిడీ లోన్లు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చాక దివ్యాంగుల హక్కుల చట్టం అమలుకు చర్యలు తీసుకుంటాం. దివ్యాంగులకు విదేశీ విద్య, చంద్రన్న పెళ్లికానుక అమలుచేస్తాం. దివ్యాంగులపై దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

# మాకు న్యాయం చేయండి: అగ్రిగోల్డ్ బాధితులు



కాకినాడ కామాక్షిదేవి గుడివద్ద అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 8 రాష్ట్రాల్లో అగ్రిగోల్డ్ సమస్యలతో బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సమయంలో చంద్రబాబు భరోసా ఇచ్చారు. బాధితుల వివరాలను సేకరించి, రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో కమిటీ వేసి అగ్రిగోల్డ్ వేలం ప్రక్రియను ప్రారంభించారు. జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వారంలో రూ.1,183 కోట్లతో రూ.20 వేలు లోపు డిపాజిట్ చేసిన 14 లక్షల మంది డిపాజిటర్లకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి, 10వేల రూపాయల లోపు డిపాజిట్లకు మాత్రమే అరకొరగా ఇచ్చారు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయండి.

### చట్టపరిధిలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయంచేస్తాం

మాటతప్పడం, మడపతిప్పడం జగన్మోహన్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. అగ్రిగోల్డ్ బాధితులకు ఇప్పటికీ న్యాయం జరగకపోవడం దురదృష్టకరం. టీడీపీ అధికారంలోకి వచ్చాక చట్టపరిధిలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని లోకేష్ చెప్పారు.

# సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిన జగన్

## - దళిత సత్తా సంఘం ప్రతినిధులు



కాకినాడ వైఎస్సార్ బ్రిడ్జి వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా దళిత సత్తా ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ, ఎస్టీలకు టీడీపీ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలను జగన్మోహన్‌రెడ్డి తుంగలో తొక్కాడు. గతంలో వైఎస్ రద్దు చేసిన ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కెఎఫ్‌డీసీ పథకాలను చంద్రబాబు పునరుద్ధరించారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఈ పథకాలను కూడా రద్దు చేశాడు. వైసీపీ పాలనలో దళితులపై దమనకాండ, హత్యలు, దురాగతాలు పెరిగిపోయాయి. దళితులకు జగన్ పాలనలో అడుగడుగునా అన్యాయమే జరుగుతోంది. మీరు అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులిచ్చి ఆదుకోవాలి. జగన్ రద్దు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి. ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను ప్రతి యేటా భర్తీ చేయాలి. దళితుల వద్ద జగన్ లాక్కున్న అసైన్డ్ భూములు 11వేల ఎకరాలను తిరిగి ఇప్పించాలి.



### రద్దు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం

దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్... దళితులను ఊచకోత దమనకాండ సాగిస్తున్నారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ నేతలను వెంటేసుకుని తిరుగుతున్నాడు. దళితులకు సంబంధించిన 27సంక్షేమ పథకాలు రద్దు చేసి ద్రోహం చేశాడు. దళితుల సంక్షేమానికి ఖర్చుచేయాల్సిన రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్. టీడీపీ-జనసేన అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పొరేషన్ ను బలోపేతం చేస్తాం. జగన్ రద్దు చేసిన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం. ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# అమెరికాలో అమానుషం!

## విద్యార్థిపై దారుణాలకు పాల్పడ్డ వైసీపీ నేత









అమెరికా: వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సత్తారు వెంకటేష్‌రెడ్డి అమెరికాలో నరరూప రాక్షసుడిలా మారాడు. ఆయన చేసిన దారుణంతో అమెరికాలో ఆంధ్ర పరువు పోయిన ట్లయింది. మరో ఇద్దరితో కలిసి ఒక విద్యార్థిని ఏడు నెలలుగా అత్యంత కిరాతకంగా హింసిస్తూ వెంకటేష్‌రెడ్డి చేసిన అకృత్యాలు వెలుగులోకి వచ్చాయి. బహుశా ఇదే ఘటన ఆంధ్రప్రదేశ్‌లో జరిగి ఉంటే ఏదో ఒక సాకు చెప్పి.. అవసరమైతే అధికారాన్ని వాడి రివర్స్‌లో బాధితుడి మీదనే కేసు పెట్టి తప్పించుకునేవారేమో. అయితే అమెరికాలో అతడి ఆటలు సాగలేదు. పోలీసులు అరెస్టు చేశారు.

బాధితుడి పేరును పోలీసులు బయటకు వెల్లడించలేదు. అతడు మిస్సోరి యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో చదువుకునేందుకు ఎన్నో ఆశలతో గతేడాది అమెరికా వచ్చాడు. ఈ ఏప్రిల్‌లో సదరు విద్యార్థిని నిందితుడు వెంకటేశ్ రెడ్డి తన ఇంటికి తీసుకువచ్చాడు. వారిద్దరూ బంధువులు కూడా. ఆ తర్వాత నుంచి బలవంతంగా ఇంటి పనులు చేయించడం మొదలుపెట్టాడు. ఉదయం 4.30కు మొదలుపెట్టి రాత్రి వరకు పనిచేయాల్సి వచ్చేదని బాధితుడు తెలిపాడు. సత్తారు తన ఐటీ సంస్థతో పాటు అతడికున్న మూడు ఇళ్లలో కూడా పనులు చేయించేవాడు. గత ఏడు నెలలుగా అతడిని ఒక బేస్‌మెంట్‌లో బంధించారు. అక్కడే కాంక్రీట్ ఫ్లోర్‌పైనే నిద్రించాల్సి వచ్చేది. ఇచ్చిన పని సరిగా చేయకపోతే... ముగ్గురు నిందితులు అతడిని తీవ్రంగా కొట్టేవారు. కొన్నిసార్లు దుస్తులు తీయించి, ఒళ్లంతా కుళ్లబొడిచేవారు. పతిరోజు పీవీసీ పైపులు, ఇనుప రాడ్లు, విద్యుత్ వైర్లతో చావబాదేవారని బాధితుడు చెప్పాడు. తాను బాధతో విలవిల్లాడుతుంటే రాక్షసానందం పొందేవారని తెలిపాడు. వాళ్ల దెబ్బలకు నుదుటి నుంచి పాదాల వరకు గాయాలయ్యాయని... పక్కటెముకలతో పాటు పలు చోట్ల ఎముకలు కూడా విరిగాయని కంటతడి పెట్టుకున్నాడు. ఇంట్లో పని మొత్తం తనతో చేయించేవారని, వెంకటేశ్ రెడ్డి ప్రతి రోజు 2 గంటల సేపు మసాజ్ చేయించుకునేవాడని చెప్పాడు. చెప్పిన పనులు చేయకపోతే మరింత హింసించేవారని తెలిపాడు. అన్ని రకాల పనులను చేయించుకునేవాడు. సరైన తిండి పెట్టేవాడు కాదు. కటిక నేల మీద పడుకోమని చెప్పేవాడు. తనపై ఎప్పుడూ సీసీ కెమెరా నిఘా పెట్టి ప్రతి పనిలోనూ తప్పులు వెదికి దండించేవాడు. ఆ యువకుడికి అమెరికాలో తెలిసిన వారు ఎవరూ లేరు. దీంతో చెప్పుకునేవారు లేక ఈ చిత్రహింసలు భరిస్తూ కుంగిపోయాడు. చివరికి ఓ పొరుగు వ్యక్తి పరిస్థితిని గమనించాడు. ఏమైనా సాయం కావాలంటే చెప్పాలని తన ఫోన్ నెంబర్ ఇచ్చాడు. తనను ఇలా హింపిస్తున్నారని చెప్పడంతో ఆ పొరుగు వ్యక్తి పోలీసులకు సమాచారం ఇచ్చి బాధితుడ్ని కాపాడారు.

911కి వచ్చిన ఫోన్ కాల్ ద్వారా పోలీసులు బుధవారం సత్తారు ఇంటికి వెళ్లారు. అయితే వారిని లోపలికి రానివ్వలేదు. అదే సమయంలో బేస్‌మెంట్ నుంచి బాధిత విద్యార్థి పరిగెత్తుకొచ్చాడని, అప్పుడు అతడు ఒంటినిండా గాయాలతో, వణుకుతూ కనిపించాడని వెల్లడించారు. సత్తారుతో పాటు మిగతా ఇద్దరు నిందితులు నిఖిల్ వర్మ, శ్రావణ్ వర్మ తన స్టూడెంట్ వీసా కోసం సహకరిస్తున్నారని భావించానని, అయితే వారు తన పత్రాలను ధ్వంసం చేశారని ఆ విద్యార్థి ఆరోపించాడు. సత్తారు ధనవంతుడని, భారత్‌లోని రాజకీయ నేతలతో సంబంధాలున్నట్లు చెప్పాడు. అతడు ఒక రింగ్ లీడర్ అని పోలీసులు గుర్తించారు.

బాధితుడి ఒంటిపై గాయాలున్నాయని, పలు చోట్ల ఎముకలు చిట్లాయని, ఇదొక అమానవీయ ఘటన అని కోర్టు పత్రాల్లో అధికారులు పేర్కొన్నారు.

ఇతని పరిస్థితిచూసిన ఇరుగుపొరుగువారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సత్తారు వెంకటేష్‌రెడ్డితో పాటు పెన్మత్స శ్రబన్, పెన్మత్స నిఖిల్ అనే వారిని అరెస్టు చేశారు. బాధితుడ్ని ఆస్పత్రికి తరలించారు.

నిందితులు ముగ్గుర్ని అరెస్టుచేసి జైలుకు పంపారు. వీరిపై హ్యూమన్ ట్రాఫికింగ్‌తోపాటు,బానిసత్వం చేయించుకున్నందుకు,దాడిచేయడం,కిడ్నాప్ చేయడం,గృహహింస, క్రిమినల్ చర్య వంటి కఠినమైన అభియోగాల కింద కేసు నమోదు చేసి జైల్లో వేశారు. ఈ ముగ్గురు నిందితులు దేశం వదిలి పారిపోయే అవకాశం ఉన్నందున వారినుంచి బాండ్ కూడా తీసుకోలేదని అమెరికా పోలీసులు చెప్పారు.

సత్తారు వెంకటేష్‌రెడ్డిది ఏపీలోని పల్నాడు జిల్లా వినుకొండ.తాను వైసీపీ నేతననీ.. సీఎం జగన్ బంధువునీ ప్రచారం చేసుకుంటాడు. వైఎస్సార్ ఆసరా ఫౌండేషన్ కో-ఫౌండర్, వైసీపీ లీగల్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ అని అతని సోషల్ మీడియాలో రాసుకున్నాడు. వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొన్న వీడియోలను కూడా సోషల్ మీడియాలో పెట్టుకున్నాడు. వెంకటేష్‌రెడ్డి తనను తాను చాలా పవర్‌ఫుల్ అని అమెరికాలోనూ దందాలుచేస్తుంటాడు. వెంకటేష్‌రెడ్డి తాను ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి దగ్గర బంధువునని, తాను నేరుగా ఆయనతో ఫోన్లో మాట్లాడి ఎటువంటి పనులైనా చిటికెలో చక్కబెట్టగలనని అమెరికాలో గొప్పలు చెప్పుకొంటాడని తెలుస్తోంది. తాడేపల్లి క్యాంప్ కార్యాలయం గృహప్రవేశం సమయంలో జగన్ పక్కనే ఉన్న ఫోటోలు, ఏపీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డితో ఉన్న ఫోటోలు, ఏపీ మాజీ డీజీపీ గౌతం సవాంగ్‌తో ఉన్న ఫొటోలు వెబ్‌సైట్‌లో ఉన్నాయి.

# కుడి కాలువకు నీటి విడుదల ఆపండి: కృష్ణా బోర్డు

హైదరాబాద్: నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి నీరు తీసు కోవడం ఆపాలని ఏపీ ప్రభుత్వాన్ని కృష్ణా బోర్డు (కే ఆర్‌ఎంబీ) ఆదేశించింది. ఈ మేరకు ఏపీ జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శికి కేఆర్‌ఎంబీ సభ్య కార్య దర్శి లేఖ రాశారు. అక్టోబర్ నెల కోసం అడిగిన 5 టీఎంసీల నీటిలో ఇప్పటికే 5.01 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీ తర్వాత నీటి విడుదలపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి వినతి అందలేదని స్పష్టం చేశారు.

మరో వైపు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద పోలీసు పహారా కొనసాగుతోంది. ముళ్ల కంచెల నడుమ సాగర్ డ్యామ్‌పై పోలీసులు బందో బస్తు నిర్వహిస్తున్నారు. ఏపీ వైపు భారీగా పోలీసులు మోహరించారు. ఏపీకి చెందిన సుమారు 1200 మంది పోలీసులు అక్కడ ఉన్నారు. తెలంగాణ పోలీ సులు కూడా అక్కడికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. కృష్ణా బోర్డు అధికారులు సాగర్ వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.




### వివాదానికి కారణమేంటి?

రాష్ట్ర విభజన సమయంలో కృష్ణా, గోదావరి నదీ బోర్డులు ఏర్పాటయ్యాయి. ఆ సమయంలో శ్రీశైలం జలాశయాన్ని ఆంధ్రప్రదేశ్, నాగార్జునసాగర్‌ను తెల ంగాణ నిర్వహించాలనే నిర్ణయం వెలువడింది. ఈ నిర్ణయం సరిగా అమలు కాలేదు. శ్రీశైలం జలాశ యంలో ఎడమ విద్యుత్తుకేంద్రం,తదితరాలను తెలంగాణ రాష్ట్రమే నిర్వహించుకుంటోంది. అటు వైపు ఆంధ్రప్రదేశ్ అధికారులను రానివ్వడం లేదు. అదే సమయంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 26 గేట్లకు 13 గేట్లు ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉంటాయి.

కుడి కాలువ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు కూడా తెలంగాణ అధికారులే విడుదల చేస్తున్నారు. గతం లో కృష్ణా బోర్డు ఆదేశాలు ఇచ్చినా నీళ్లు విడుదల చేయని సందర్భాలు ఉండేవి. తాజాగా ఇలాంటి సమస్యలేవీ తలెత్తలేదు. ఈనెలలో సాగర్ కుడికాలు వ నుంచి నీళ్లు విడుదల చేయాలని తెలంగాణ అధికారులకు ఆంధ్రప్రదేశ్ ఇండెంటు పంపిన దాఖలా లూ లేవు. నీటి విడుదలకు ఈరెండు నెలల్లో ఎలాం టి ఇబ్బందులూ రాలేదు. ఉమ్మడి జలాశయాలను బోర్డుల పరిధిలోకి తీసుకురావాలని ఎప్పటి నుంచో ఆంధ్రప్రదేశ్ డిమాండు చేస్తోంది.

### ఉన్నతాధికారుల సమీక్ష

తెలంగాణ సీఎం కార్యాలయ అధికారిణి స్మితా సభర్వాల్, నీటి పారుదలశాఖ అధికారులు శుక్ర వారం అక్కడికి చేరుకుని సమీక్షించారు. ఇరు రాష్ట్రా లకు చెందిన ఐజీ స్థాయి అధికారులు పరిస్థితిని అం చనా వేస్తున్నారు. గత రెండు రోజులుగా పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్రెడ్డి సాగర్ వద్దే మకాం వేశా రు. ఇప్పటికే సుమారు 4వేల క్యూసెక్కుల నీటిని ఏపీ విడుదల చేసుకుంది. ప్రస్తుతం సాగర్ లో 522 అడుగుల నీటిమట్టం ఉండగా.. మరో 12 అడుగుల కు చేరితే డెడ్ స్టోరేజీకి చేరే అవకాశముంది.

### ఏపీ పోలీసులు, అధికారులపై కేసు నమోదు

మరోవైపు ఏపీ పోలీసులపై నాగార్జునసాగర్ పోలీసుస్టేషన్‌లో కేసునమోదైంది. అనుమతి లేకుం డా డ్యామ్ పైకి వచ్చి కుడి కాల్వకు నీటిని విడుదల చేశారంటూ పోలీసులకు తెలంగాణ ఎస్పీఎఫ్ పోలీ సులు, తెలంగాణ నీటి పారుదలశాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. అర్ధరాత్రి సీసీ కెమెరాలు ధ్వంసం చేశారనని అందులో పేర్కొన్నారు. దీంతో ఏపీ పోలీ సులు, ఆ రాష్ట్ర నీటి పారుదలశాఖ అధికారులపై నాగార్జునసాగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

### కొనసాగుతున్న పోలీసు పహారా

నాగార్జునసాగర్ ఆనకట్ట వద్ద పోలీసుల పహారా కొనసాగుతోంది. ఏపీ వైపు భారీగా మోహరించిన పోలీసులు.. ముళ్లకంచెల నడుమ డ్యామ్‌పై బందో బస్తు నిర్వహిస్తున్నారు. మరోవైపు తెలంగాణ పోలీ సులు కూడా పెద్దఎత్తున అక్కడికి చేరుకుంటున్నారు.

### కృష్ణా జలాల వివాదంపై

## రంగంలోకి కేంద్రం

**కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో నేడు అత్యవసర సమావేశం**

న్యూఢిల్లీ: నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య వివాద పరిష్కారానికి కేంద్రం సిద్ధమైంది. కృష్ణా జలాల పంపిణీ విషయంలో రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించడమే అజెండాగా కేంద్ర జలశక్తి శాఖ సమావేశం నిర్వహిస్తోంది. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ పూర్తిగా కృష్ణా బోర్డుకు అప్పగించేందుకు కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం ఉదయం 11 గంటలకు కేంద్ర జలశక్తి శాఖ అత్యవసర భేటీ ఏర్పాటు చేసింది. న్యూఢిల్లీలోని జలశక్తి శాఖ కార్యాలయంలో రూమ్ నెంబర్ 412లో ఈ భేటీ జరగనుంది. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి నేతృత్వంలో ఈ అత్యవసర సమావేశం జరగనుంది. భేటీకి హాజరుకావాలని రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్ డీజీలు, కేంద్ర జలసంఘం, కేఆర్‌ఎంబీ ఛైర్మన్లకు పిలుపు కేంద్ర జలశక్తి శాఖ నోటీసులు పంపించింది.

## సాగర్ డ్యామ్‌పై సీఆర్పీఎఫ్ దళాల పర్యవేక్షణ

**కేంద్ర హోంశాఖ ప్రతిపాదన**

**అంగీకరించిన ఏపీ, తెలంగాణ**

న్యూఢిల్లీ: నాగార్జున సాగర్ జలాల విడుదలపై ఏపీ, తెలంగాణ మధ్య నెలకొన్న వివాదంపై కేంద్ర హోంశాఖ స్పందించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో శుక్రవారం కేంద్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సాగర్ జలాల విడుదల విష యంలో నవంబరు 28కి ముందుఉన్న పరిస్థితి కొనసాగిస్తూ, డ్యామ్ నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకు అప్పగించడంతో పాటు సీఆర్పీఎఫ్ దళాల పర్యవేక్షణకు అప్పగించాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి ప్రతిపాదించారు. డ్యామ్ నిర్వహణ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(కేఆర్‌ఎంబీ) చూసుకుం టుందన్నారు. ఈ ప్రతిపాదనకు ఆంధ్రప్రదేశ్, తెలం గాణ రాష్ట్రాలు అంగీకరించాయి.

# భావోద్వేగాలు రెచ్చగొడితే జరగబోయే పరిణామాలకు జగన్ రెడ్డిదే బాధ్యత: దేవినేని

- నేరస్థుడు ముఖ్యమంత్రి అయితే పోలీస్ యంత్రాంగం ముద్దాయిగా మారుతుందనడానికి నాగార్జున సాగర్ వివాదమే నిదర్శనం
- మంత్రి రాంబాబు స్వామిమాలలో ఉండి ఇంగితం లేకుండా అబద్ధాలు చెబుతూ, మీసాలు తిప్పుతున్నాడు
- స్వప్రయోజనాలకోసం రాష్ట్ర రైతాంగాన్ని బలిచేసిన జగన్ రెడ్డి
- చంద్రబాబు కేసుల్లో వాదించేందుకు వందల కోట్లు ఇచ్చి మరీ ఢిల్లీ లాయర్లు
- ఏపీకి రావాల్సిన కృష్ణాజలాలపై వాదనలు వినిపించడానికి మాత్రం తీరికలేదు

అమరావతి: సాగునీటి నిర్వహణలో పూర్తిగా విఫలమైన జగన్ రెడ్డి.. తన అసమర్థత, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి కొత్తనాటకాలు మొదలెట్టి, చంద్రబాబుపై దుష్ప్రచారం చేస్తున్నాడని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాటాడుతూ ఒక దొంగ, నేరస్తుడు ముఖ్యమంత్రి అయితే పోలీస్ యంత్రాంగం కూడా ముద్దాయిగా మారుతుందనడానికి నాగార్జున సాగర్ వివాదమే నిదర్శనమన్నారు. చేసిన తప్పుని కప్పిపుచ్చుకుంటూ స్వామి మాలలో ఉన్నామనే ఇంగితం మరిచి ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు అబద్ధాలు చెబుతూ, మీసాలు తిప్పుతున్నాడు. చంద్రబాబు తన హయాంలో కేఆర్ఎంబీతో ఎలాంటి వివాదాలు లేకుండా రాష్ట్రానికి రావాల్సిన నీటిని సాధించాడనే వాస్తవాన్ని తెలుసుకోవాలి. టీడీపీ హయాంలో ఏ సంవత్సరం, ఏ ప్రాజెక్ట్ నుంచి ఎంతెంత నీరు ఇచ్చామనే వివరాల్ని మేము ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతాం. జగన్ రెడ్డికి, మంత్రి రాంబాబుకి దమ్ము, ధైర్యముంటే సాగునీటి కేటాయింపులు.. ఇరిగేషన్ రంగానికి నాలుగేళ్లలో చేసిన బడ్జెట్ కేటాయింపులు.. పెట్టిన ఖర్చు..పూర్తైన ప్రాజెక్టులకు సంబంధించిన పూర్తి సమాచారంతో శ్వేతపత్రం విడుదల చేయగలరా? కృష్ణాజలాలపై రాష్ట్ర హక్కుల్ని కాపాడటానికి బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించలేని ఈ చేతగాని ముఖ్యమంత్రి ఎక్కుడుంటే ఏమిటి? భావోద్వేగాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తే.. జరగబోయే పరిణామాలకు జగన్ రెడ్డే బాధ్యుడు అవుతాడని ఉమా హెచ్చరించారు.



## స్వప్రయోజనాలకోసం ఏకంగా రాష్ట్ర రైతాంగాన్నే బలిపెట్టాడు

జగన్ రెడ్డి తెలివితక్కువతనం, అసమర్థత ఇప్పటికే ఏపీ రైతులకు పూర్తిగా అర్థమైంది. ఇలాంటి వ్యక్తికి ఉన్నపళంగా ఒక్కసారిగా, పక్క రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో రాష్ట్ర రైతుల నీటి అవసరా లు గుర్తు రావడం విచిత్రంగా ఉంది. రాష్ట్రానికి రావాల్సిన కృష్ణాజలాలను పొరుగు వారికి ధారాధత్తం చేసి, స్వప్రయోజనాలకోసం ఏకంగా రాష్ట్ర రైతాంగాన్నే బలిపెట్టారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి ఏపీకి కేటాయిం చిన కృష్ణాజలాల్లో సగం నీళ్లు తమవే అంటే జగన్‌రెడ్డి మాటమాత్రంగా కూడా అపెక్స్ కౌన్సిల్‌లో నోరు తెరవ లేదు. జగన్‌రెడ్డి అసమర్థత వల్లే కేంద్ర ప్రభుత్వం ఇరు రాష్ట్రాలకు గతంలో కేటాయించిన కృష్ణాజలాల కేటా యింపులపై పున:సమీక్షకు ఆదేశిం చిందని ఉమా తప్పుబట్టారు.

## కృష్ణాజలాలపై వాదనలు వినిపించడానికి మాత్రం తీరికలేదు

31మంది ఎంపీలను ఉంచుకొని కూడా ఏపీకి న్యాయంగా రావాల్సిన నీటిపై జగన్ రెడ్డి పోరాడలేకపోయారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టడానికి, వ్యవస్థల్ని మేనేజ్ చేయడానికి జగన్ రెడ్డికి సమయం ఉంది. చంద్రబాబుకు బెయిల్ రాకుండా అడ్డుకోవడానికి వందల కోట్లు ఇచ్చి మరీ ఢిల్లీ లాయర్లతో న్యాయస్థానాల్లో వాదనలు వినిపించడానికి జగన్ రెడ్డికి డబ్బులున్నాయి. కానీ కృష్ణాజలాలపై ఏపీ తరుపున సీనియర్ న్యాయవాదులతో వాదనలు వినిపించడానికి మాత్రం వైసీపీ ప్రభుత్వానికి సమయం లేదు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రితో జగన్ కున్న లాలూచీ వ్యవహారమే దీనికి కారణం. తెలంగాణ సహా హైదరాబాద్ లో ఉన్న తన ఆస్తులు కాపాడుకోవడానికే జగన్ రెడ్డి ఈ దుర్మార్గానికి ఒడిగట్టాడు. కృష్ణాజలాలపై ఏపీకి ఉన్న హక్కుల్ని పూర్తిగా గాలికి వదిలేశాడు. గతంలో జగన్ తండ్రేమో కృష్ణా మిగులు జలాలపై హక్కులు వదులుకుని ఆనాడు రైతుల్ని నట్టేట్లో ముంచాడని ఉమా విమర్శించారు.

## బినామీల కంపెనీలు.. తాబేదార్లకు దోచిపెట్టాడు

నాలుగున్నరేళ్లలో ఇరిగేషన్ రంగానికి జగన్ రెడ్డి ఏం చేశాడో చెప్పాలి. జగన్ రెడ్డి ఇరిగేషన్ రంగానికి ఖర్చుపెట్టానంటున్న రూ.25వేల కోట్లలో 10వేల కోట్లు జీతాలకుపోతే.. 15వేల కోట్లు తన బినామీల కంపెనీలు.. తాబేదార్లకు దోచిపెట్టాడు. టీడీపీ ప్రభుత్వంలో పూర్తైన సంగం బ్యారేజీ వంటి వాటికి గేట్లు పెట్టి.. తన తండ్రి పేరు పెట్టుకున్నాడు. కడప జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్ట్ ను తన ఇసుక దోపిడీతో కొట్టుకుపోయేలా చేశాడు. పింఛా ప్రాజెక్ట్ ను నీళ్లపాలు చేశాడు. స్వయంగా కేంద్రమంత్రే.. జగన్‌రెడ్డి ఇసుకదోపిడీ వల్లే ప్రాజెక్టులు కొట్టుకు పోయాయని వ్యాఖ్యానించారు. చంద్రబాబునాయుడు కుప్పం సరిహద్దుల వరకు కృష్ణాజలాలు తీసుకెళితే, 54 నెలల్లో జగన్ రెడ్డి.. అతని చేతగాని ప్రభుత్వం ఒక్క టీఎంసీ నీరు ఇవ్వలేకపోయింది.

చంద్రబాబు గండికోట రిజర్వాయర్ నుంచి పులివెందులకు నీళ్లిస్తే.. జగన్ రెడ్డి తన హయాంలో ఒక్క ఎకరాకు చుక్కనీరు ఇవ్వలేదు. చంద్రబాబు కృషి వల్ల అవుకు ప్రాజెక్ట్ కు నీళ్లు వెళ్తే... దాన్ని తానే పూర్తిచేసినట్టు.. జగన్ రెడ్డి తన అవినీతి మీడియాలో ప్రజలసొమ్ముతో తప్పుడు ప్రకటనలు వేయించాడు. 'జలసిరుల సీమ' అంటూ... సాక్షి పత్రికలో వార్తలు రాయించుకున్నాడు. అవుకు టన్నెల్ నిర్మాణానికి చంద్రబాబు పెట్టిన ఖర్చు ఎంత.. జగన్ రెడ్డి పెట్టిన ఖర్చెంతో చెప్పాలి. రాయలసీమ లిఫ్ట్ ను పెద్దిరెడ్డి కంపెనీలకు, వేమిరెడ్డి, విజయ సాయిరెడ్డి బినామీల కంపెనీలకు అప్పగించి జనం సొమ్ముని దోచిపెట్టారని ఉమా ఆరోపించారు.

## 14 లక్షల ఎకరాలు బీడుపెట్టాడు

నాగార్జున సాగర్ ఎడమకాలువ పరిధిలోని 3 లక్షల ఎకరాల్ని ఎండబెట్టిన జగన్ రెడ్డి.. కుడికాలువ పరిధిలో గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 11 లక్షల ఎకరాల్ని బీడుపెట్టాడు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పట్టిసీమకు 120 టీఎంసీల నీళ్లు తెచ్చుకోవచ్చు. టీడీపీ హయాంలో 350 టీఎంసీల నీళ్లు తెచ్చాం. చంద్రబాబు రూ.1450 కోట్లతో నిర్మించిన పట్టిసీమ రూ.41వేల కోట్ల సంపద ఇచ్చింది. కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాల ఆయకట్టును బతికించింది. చంద్రబాబు కట్టించిన పట్టిసీమ లిఫ్ట్ తానెందుకు వాడాలని పంటలు ఎండిపోతున్నా నీళ్లివ్వకుండా ఈ ముఖ్యమంత్రి కుళ్లుబోతుతనంతో వ్యవహరించాడు. జగన్ రెడ్డికి తెలిసిందల్లా చంద్రబాబుని... టీడీపీని చూసి ఏడవడమే. తన పెళ్లిరోజు అంటూ జగన్ రెడ్డి ప్రారంభించిన వైఎస్సార్ ఎత్తిపోతల పథకం నిర్మాణ కాంట్రాక్టర్ రాష్ట్రం వదిలి పారిపోయాడు. పల్నాడులో అధికారాంతంలో మొక్కుబడిగా ప్రారంభించిన వరికపూడిశెల ఎత్తిపోతల పథకం పరిస్థితేంటో చెప్పాలి. ఈ చేతగాని ముఖ్యమంత్రి నీళ్లులేని ఉత్త టన్నెల్ (వెలుగొండ టన్నెల్)ను జాతికి అంకితం చేస్తానంటున్నాడు. అదీ.. ఈ జగన్‌రెడ్డి సాగునీటి నిర్వహణ అని దేవినేని ఉమా ఎద్దేవాచేశారు.

# నిరుద్యోగంపై కపట సాక్షి దొంగ లెక్కలు

కపట సాక్షి

అమరావతి, చైతన్యరథం: జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నిరుద్యోగిత తగ్గిందంటూ, అందుకు ఆర్‌బిఐ చెప్పిన లెక్కలను చూపుతూ కపట సాక్షి దొంగ లెక్కలను ప్రచురించింది.కపట సాక్షి శుక్రవారం ప్రచురించిన కథనంలో ఎక్కడా సరైన అధారాలు ఇవ్వలేదు. ఏ ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినా నిరుద్యోగం తగ్గిందంటూ చెప్పిన గణంకాలను పేర్కొన లేదు. ఒక్క ఆర్‌బిఐ చెప్పిన అంకెలనే తెలిపింది. సాధారణంగా ఆర్‌బిఐ సొంతగా నిరుద్యోగంపై నివేదికలు తయారు చేయదు. రాష్ట్ర ప్రభుత్వం ఏ నివేదికలు ఇస్తే వాటి ఆధారంగానే వివరాలు వెలువరిస్తుంది. జగన్‌రెడ్డి ప్రభుత్వం తాను తయారు చేసిన దొంగ లెక్కలనే ఆర్‌బిఐ నోట చెప్పించి నిరుద్యోగం తగ్గిందంటూ మాయ నాటకాలు ఆడుతోంది. వాస్తవానికి ఈ నాలుగన్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగింది. ప్రభుత్వ పరంగా కొత్త నోటిఫికేషన్లు ఏమీ ఇవ్వలేదు. ఖాళీ పోస్టులను భర్తీ చేయలేదు. మరోవైపు ఈ నాలుగున్నేళ్లలో ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదు. తమ కమీషన్ల కక్కుర్తి కోసం ఉన్న పరిశ్రమలనే తరిమి కొట్టారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో అమలైన స్వయం ఉపాధి పథకాలకు కూడా మంగళం పాడారు.

## ఏడు శాతానికిపైగా పెరిగిన నిరుద్యోగిత

చంద్రబాబు ప్రభుత్వ ఐదేళ్లపాలనా కాలంలో ఎన్నో కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి,కొత్తగా నోటిఫికేషన్లు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేసి, స్వయం ఉపాధి పథకాలకు పెద్దఎత్తున నిధులు సమకూర్చడంతో నిరుద్యోగం తగ్గింది.2019నాటికి రాష్ట్రంలో కేవలం నాలుగుశాతం మాత్రమే నిరుద్యోగం ఉంది. అదే జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 మార్చి నాటికి నిరుద్యోగం 7.1 శాతానికి పెరిగిందని సెంటర్ ఫర్ మోనటరింగ్ ఇండియన్ ఎకానమీ తెలిపింది. అది కాస్త 2023 చివరికి 7.7శాతానికి పెరి గిందని గణంకాలు వెలువడుతున్నాయి. అంతేకాక ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ఉద్యోగాలు, ఉపాధి లేక రాష్ట్ర వ్యాప్తంగా 23వేల మందికి పైగా యువత ఆత్మహత్య చేసుకున్నారని కేంద్రప్రభుత్వ లెక్కలే తెలుపుతున్నాయి. ఇంతపచ్చిగా గణంకాలు కనిపిస్తున్నా, ఉద్యోగాలు దొరక్క యువత చనిపోతున్నా సిగ్గు లేకుండా రోత పత్రికలో కపట రాతలు రాసుకోవడం ఒక్క జగన్‌రెడ్డికి మాత్రమే చెల్లింది.

## కొత్త నోటిఫికేషన్లు లేవు

ఖాళీగా ఉన్న రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తానని జగన్‌రెడ్డి హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లే ఇవ్వడం లేదు. ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని నమ్మబలికి ఒక్క ఏడాది మాత్రం ప్రకటించి పోస్టులు మాత్రం భర్తీ చేయకుండా నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లాడు. ప్రతి ఏటా డిఎస్సీ నిర్వహిస్తానని చెప్పి ఒక్క డిఎస్సీ కూడా నిర్వహించలేదు. అదే చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రెండు సార్లు గ్రూపు 2 పోస్టులను భర్తీ చేశారు. డిఎస్సీ ద్వారా 17 వేలకు పైగా ప్రభుత్వ టీచర్లను నియమించారు. పోలీస్ శాఖలోనూ నియమాకాలు చేశారు. కానీ జగన్‌రెడ్డి మాత్రం మాయ హామీలు ఇచ్చి అధికారంలో వచ్చి నిరుద్యోగులను నిలువునా ముంచాడు. ఎన్నికల సమయం ముందు గ్రూప్ 2 నోటిఫికేషన్ అంటూ నిరుద్యోగులను వంచించేందుకు పూనుకున్నాడు.

## ఉన్న పరిశ్రమలను వెళ్లగొట్టారు

తమ అవినీతితో, ఆత్యాశతో ప్రతి దాంట్లోనూ కమీషన్లుకు కక్కుర్తి పడుతున్న జగన్ రెడ్డి పాలన చూసి ఈ నాలుగున్నరేళ్ల కాలంలో ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదు. పైగా వీరి వేధింపులు తట్టుకోలేక ఉన్న పరిశ్రమలు కూడా పారిపోయాయి. అమర్‌రాజా బ్యాటరీస్, కియా అనుబంధ పరిశ్రమలు, జాకీ పరిశ్రమ, ఏషియన్ పేపర్ మిల్స్, అదానీ డేటా సెంటర్, రిలయన్స్ ఎలక్ట్రానిక్స్, లూలూ గ్రూప్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, మెడ్ టెక్ జోన్; సింగపూర్ స్టార్టప్ సంస్థలు, హెచ్‌సిఎల్, ఐబిఎం, ఫిన్‌టెక్, హెచ్‌ఎస్‌బిసి, విశాఖ రుషికొండ ఐటి సెజ్‌లో 14 కంపెనీలు, గన్నవరం మేథా టవర్స్‌లో ఐటీ కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. కేవలం జగన్‌రెడ్డి తన డబ్బు పిచ్చితో కమీషన్లతోపాటు కంపెనీల్లో వాటాలు కూడా కావాలని బరితెగించడంతో భరించలేక కంపెనీలన్నీ పారిపోయాయి. రాష్ట్రానికి జగన్‌రెడ్డి తెచ్చిన ఈ కొత్త బ్రాండ్‌తో ఉన్న పరిశ్రమలే వెళ్లిపోగా కొత్త పరిశ్రమలు ఒక్కటి రాలేదు. దీంతో కొత్తగా ఉపాధి కల్పన మాట అలా ఉంచితే ఉన్న ఉపాధిని కూడా రాష్ట్ర యువత కోల్పోయింది. అదే చంద్రబాబు ప్రభుత్వ హయంలో 15 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 32 లక్షల మందికి ఉద్యోగాలు కల్పనతో ఎంవోయులు కుదుర్చుకున్నారు. వీటిలో ఐదు లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీలో గ్రౌండ్ అయ్యాయి. వీటి ద్వారా ప్రత్యక్షంగా 5.13 లక్షల మందికి పరోక్షంగా పది లక్షల మందికి ఉపాధి లభించింది. మిగిలిన కంపెనీలు కూడా రాష్ట్రానికి వచ్చేవే కానీ జగన్ రెడ్డి డబ్బు దాహంతో బెదిరిపోయి చేసుకున్న ఒప్పందాలను కూడా పక్కనపెట్టేశాయి.ఐటి రంగంలోనూ చంద్రబాబు ప్రభుత్వ హాయాంలో ఏపీ మంచి ప్రగతి సాధించింది. నారా లోకేష్ ఐటి మంత్రి అయ్యే నాటికి రాష్ట్రంలో ఐటీ ఉద్యోగులు కేవలం ఐదు వేల మంది మాత్రమే. ఆ తర్వాత ఆ సంఖ్య 37 వేలకు పెరిగింది. కానీ జగన్‌రెడ్డి పాలనలో ఐటి రంగం కూడా పూర్తిగా కుప్పకూలిపోయింది. ఐటి, సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో రాష్ట్రంలో ఏడో స్థానానికి పడిపోయింది.

## స్వయం ఉపాధి పథకాలకు మంగళం

చంద్రబాబు ప్రభుత్వ హాయంలో సామాజిక వర్గాల వారీగా కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు నిధులను పెద్ద ఎత్తున మంజూరు చేశారు. దళితులుకు ఇన్నొవా కార్లు, బీసీలకు ఆదరణ పథకం, మహిళా గ్రూపులకు రుణాలు, కాపు, బ్రహ్మణ కార్పొరేషన్ ద్వారా నిధులు విడుదల చేసి వారు స్వంతకాళ్లపై నిలబడేలా చేశారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం ఈ పథకాలన్నింటినీ రద్దు చేసింది. నాలుగున్నరేళ్ల కాలంలో ఒక్క రుణం కూడా మంజూరు చేయలేదు. 51 కార్పొరేషన్లు పెట్టినప్పటికీ ఆ సామాజిక వర్గాల ప్రజలకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదు. టీడీపీ ప్రభుత్వ హయంలో నెలకు ఆరు లక్షల మందికి రెండు వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తే దాన్ని కూడా జగన్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేసి నిరుద్యోగుల కడుపు మీద కొట్టింది.

ఇలా అన్ని రకాలుగా యువతను అన్యాయం చేసి, వారిని నిరుద్యోగులుగా మార్చి, వారు అవకాశాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే కనీసం ఆత్మావలోకనం చేసుకోవడం మానేసి కపట సాక్షిలో దొంగ రాతలు రాస్తున్నారు. కానీ యువత మాత్రం ఈ కపట రాతలను నమ్మే స్థితిలో లేదు. ఇదే సమయంలో టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతిఏటా జాబ్ కేలండర్ విడుదల చేస్తామని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తామని హామీనిస్తోంది. నిరుద్యోగ యువతకు భృతిగా నెలకు రూ.3 వేలు అందిస్తామని భరోసానిస్తోంది. దీంతో రాష్ట్రంలో యువత, నిరుద్యోగులు బాబు వస్తేనే జాబు వస్తుందనే భరోసాలో ఉన్నారు.

# నాలుగున్నరేళ్లుగా రాష్ట్ర సాగునీటి హక్కులు గుర్తుకు రాలేదా?



ఇద్దరు దురాశా పరులు అధికారం కోసం ఏమైనా చెయ్యగల సమర్థులు. అపూర్వ సహోదరులుగా ఏపీ ప్రజలకు ప్రయోజనం కలిగించేలా అన్నీ అంశాల్లో ఇచ్చి పుచ్చుకొనే ధోరణితో వ్యవహరిస్తామని తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్, ఏపీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆదర్శాలు వల్లించారు ఇద్దరు ముఖ్యమంత్రులు. అధికారంలోకి వచ్చిన కొత్తలో. రెండు రాష్ట్రాలను సస్య శ్యామలం చేస్తామని ఇద్దరు జల కథలు చెప్పారు. నాడు వల్లించిన ఆదర్శాలు,చెప్పిన జలకథలు ఏమై పోయ్యాయో తెలియదు కానీ తెలంగాణా ఎన్నికలు జరుగుతున్నసమయంలో నాగార్జున సాగర్ డ్యాం వద్ద పెద్ద ఎత్తున పోలీసులను మోహరింపచేసి యుద్ధ వాతావరణం సృష్టించి సెంటి మెంట్ రగిలించి జల రాజకీయాలు చేసి రాజకీయ లబ్ది పొందాలన్న ధోరణి ఇరువురు ముఖ్యమంత్రులు కేసీఆర్,జగన్ రెడ్డి లో కనపడింది. నదుల గట్లే విభజన రేఖలుగా ఏర్పాటు అయిన ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల మధ్య మరొకసారి నీటి నిప్పు రాజేశారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏర్పడిన నీటి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోలేనంత సమస్య కాదు. నీళ్లతో పంటలు పండించడమే కాదు, నీళ్ళతో రాజకీయ పంట పండించడం కూడా తెలిసిన ఉద్దండులు కెసిఆర్, జగన్ నదీ జలాల విషయంలో ఇచ్చి పుచ్చుకొనే దొరణితో, సామరస్యంతో ఇరు రాష్ట్రాలు వ్యవహరిస్తే చాలా వరకు జల వివాదాలు పరిష్కరించుకోవచ్చు. కానీ జల పంపకాలు, ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో రాజకీయాలు చేసి,ప్రజల్లో భావోద్వేగాలు, సెంటిమెంటును రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలన్న దురాశతోనే తెల్లవారితే తెలంగాణలో ఎన్నికలు జరగనున్న సమయంలో నాగార్జున సాగర్ కేంద్రంగా అర్ధ రాత్రి నీటి నిప్పు రాజేశారు. అత్యంత దురాశ పరులైన కెసిఆర్, జగన్ రాష్ట్ర ప్రయోజనాలు కన్నా స్వార్ధ ప్రయోజనాలే మిన్నగా భావించడం వల్లనే అనవసరపు వివాదాలు తలెత్తుతున్నాయి అధికారంలోకి రాగానే ఇద్దరు ముఖ్యమంత్రులు హైదారాబాద్‌లో సమావేశం అయి మూతులు నాక్కుని,ముద్దులు పెట్టుకొని ఆదర్శాలు వల్లించారు. అన్నీ అంశాల్లో ఇచ్చి పుచ్చుకొనే దొరణితో వ్యవహరించి రెండు రాష్ట్రాలను సస్యశ్యామలం చేస్తామని, భేషజాలు వద్దు,బెసీన్లు వద్దు, ట్రిభ్యునల్స్ వద్దు ఇద్దరమే కూర్చుని మాట్లాడుకుంటామని సూక్తిముక్తావళులు వినిపించి రెండు రాష్ట్రాల ప్రజలను బులిపించారు. పరస్పర సహకారంతో అద్భుత అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. కావాల్సింది ఖడ్గ చాలనం కాదు కరచాలనం అన్నారు. జగన్, కెసిఆర్ ఇద్దరు బావోద్వేగ, సెంటిమెంట్ నాయకులే,వీరిద్దరికి ఆవిరెండు లేకపోతే రాజకీయ మనుగడ లేదు. అందుకే ఆ రెండింటినీ వారు ఆరనివ్వరు.

### సెంటి మెంట్ రగిలించడమే లక్ష్యంగా అర్ధరాత్రి జగన్నాటకం?

కృష్ణా డెల్టాకు సాగునీరందక చాలా రోజులుగా నుంచి రైతులు ఆందోళన చేస్తున్నారు. కనీసం ఆరు తడి పంటకైనా నీరివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అయినా రైతుల గోష జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు. కృష్ణా పరివాహక ప్రాంతంలో వర్షాభావం పరిస్థితులు ఏర్పడటంతో ఈ ఏడాది కృష్ణా నదికి వరద రాలేదు.. శ్రీశైలం నిండలేదు. సాగర్‌లోనూ జలాలు అడుగంటాయి. ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులు నెల కొన్న సమయంలో ముందుగా ఇరు రాష్ట్రాల సాగునీటి రంగ అధికారుల స్థాయిలో నీటి విడుదలపై సంప్రదింపులు జరుపుతారు. సమస్య పరిష్కారం కాకపోతే. కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శుల స్థాయిలో చర్చిస్తారు. అయినా పరిష్కారం కాక పోతే. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ముఖ్యమంత్రులు స్థాయిలో చర్చిస్తారు. కానీ సాగర్ నుంచి నీటివిడుదల విషయంలో అలా జరగలేదు. కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో ఒక్కసారి కనీస ప్రస్తావన చేసి వదిలేశారు. ఆ తర్వాత అధికారుల స్థాయిలో కూడా చర్చలు జరగలేదు. అలాంటిది హఠాత్తుగా, అర్ధరాత్రి నాగార్జున సాగర్‌పై పోలీసుల చేత దండయాత్ర చేయించడం ఎవరి ప్రయోజనాల కోసం? పోలింగ్ రోజున ఎలాగైనా తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి కేసీఆర్‌కి ఓట్లుపడేలా చేయడమే ఈ అర్ధరాత్రి జగన్నాటక ముఖ్యోద్దేశంగా కనబడుతోంది. తెలంగాణలో మరి కొన్ని గంటల్లో పోలింగ్ జరుగుతుందనగా హఠాత్తుగా నాగార్జునసాగర్ వద్ద భారీగా పోలీసులను మోహరించి సాగర్ గేటు ధ్వంసం చేసి నీరు విడుదల చెయ్యడం మాత్రం రైతులపై ప్రేమతో కాదు. మిత్రుడు కేసీఆర్ కి మేలు చెయ్యడం కోసం అని అందరికి అర్ధం అయింది. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పునఃపంపిణీ బాధ్యతను బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌కు అప్పగిస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చినా దీనిపై నోరుమెదపని జగన్ రెడ్డి సాగర్ గేటు ధ్వంసం చేసి సెంటిమెంట్ రగిలించి కేసీఆర్‌కి మేలు చెసి ప్రయత్నం చేశారు. కేంద్రం గెజిట్ నోటిఫికేషన్‌పై సుప్రీం కోర్టులో రిట్ వేయాలంటే ముందస్తుగా కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రధానికి లేఖ రాయాలని న్యాయనిపుణులు సూచించినా దైర్యం చెయ్యని జగన్ రెడ్డి సుప్రీంకోర్టులో రిట్ వేయించారు. దీనిపై సత్వర విచారణకు కోర్టు నిరాకరించడంతో ట్రైబ్యునల్ తన విచారణ ప్రారంభించింది. ఇప్పటికే కృష్ణా జలాల్లో తెలంగాణ తన వాటా 299 టీఎంసీలకు అదనంగా మరో 255 టీఎంసీలు వాడుకునేలా ప్రాజెక్టులను తలపెట్టింది. ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య సఖ్యత ఉండాలని, ఇచ్చిపుచ్చుకునే ధోరణితో వ్యవహరించాలంటూ గద్దెనెక్కగానే అలై బలై చేసి సుద్దులు చెప్పిన జగన్‌రెడ్డి తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా ప్రాజెక్టులు నిర్మిస్తున్నామౌనం వహిస్తూ ఇప్పుడు ఏకంగా వందల మంది పోలీసులతో సాగర్‌పై దండయాత్ర చేయించడంలో ఆంతర్యం ఏమిటి?

### ఉమ్మడి ఆస్తుల పంపకం పై చర్చలు లేవు

ఏపీ పోలీసులు సాయంతో సాగర్ డ్యామ్‌పై నీటి పారుదల శాఖ అధికారులు కంచె నిర్మించి హడావుడీ చేశారు. సాగర్ డ్యామ్ కేంద్రంగా కేసీఆర్, జగన్ ఎన్నికల డ్రామాకు తెరదీశారు. తెలంగాణ సీఎం కేసీఆర్, ఆంధ్రా సీఎం జగన్ మధ్య సంభందాలు బాగానే ఉన్న ఇద్దరూ తెలుగు రాష్ట్రాల సాగునీటి సమస్యలపై కూర్చొని చర్చించిన దాఖలాలు లేవు. రాష్ట్ర విభజన హామీలపై కేంద్రం నిర్వహించిన సమావేశాలలోనూ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పరిష్కారానికి చొరవ చూపలేదు. ఇంతకాలం మౌనంగా ఉండి, ఎన్నికల సమయంలో వ్యూహాత్మకంగా వివాదం సృష్టించారు. తెలంగాణలో ఎన్నికల రోజు రాజకీయ లబ్ధి కోసం కేసీఆర్, జగన్ సెంటిమెంటు రగిలించేందుకు ప్రయత్నించారు. ఏపీ భూ భాగంలో ఉన్న 13 గేట్లను స్వాధీనం చేసుకుని అధికారులు కంచె వేయించారు. నాగార్జునసాగర్ కుడి కాల్వకు తమ వాటాగా తాగు నీటిని విడుదల చేశామని చెప్పుకొంటున్నారు. తెలంగాణ ఎన్నికల సమయంలోనే ఈ వివాదానికి దిగడం పరోక్షంగా కేసీఆర్‌కు జగన్ సహకరించడమే. రాష్ట్ర విభజన అనంతరం కృష్ణాజలాలపై విభేదాలు ఉన్నప్పటికీ నీటి పంపిణీ సజావుగానే కొనసాగుతోంది. పెద్దగా వివాదాలు లేవు. జల వివాదాలను చర్చల ద్వారా పరిష్కరిం చుకోవడానికి బదులు ఎన్నికల వేళ డ్యామ్ కేంద్రంగా జల రాజకీయాలు చేశారు. ఉమ్మడి ఆస్తుల పంపకంపై ఎటువంటి చర్చలు లేవు,పరిష్కారం లేదు. రెండు రాష్ట్రాల మధ్య విభజన హామీలేవీ పరిష్కారం చెయ్యలేదు.

### స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఆడిన దొంగనాటకం

తెలంగాణలో ఎన్నికలు జరగనున్న సమయంలో నాగార్జున సాగర్ కేంద్రంగా జగన్ రెడ్డి జగన్నాటకం ఆడి కేసీఆర్‌కి రాజకీయ లబ్ది చేకూర్చే ప్రయత్నం చేశారని ప్రతి ఒక్కరికి అర్ధంఅయింది. పాలన చేతకాక పోయినా పన్నాగాలు పన్నడంలో దిట్ట.ఎన్నికల వేళ బీఆర్ఎస్, వైసీపీ తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ఆడిన దొంగనాటకంలో భాగంగానే అర్ధరాత్రి సుమారు 1500 మంది ఏపీ పోలీసులు అధికారులు సాగర్ డ్యాంపైకి పోయి చేసిన దౌర్జన్యం చేశారు తెలంగాణా పోలీసులుపై. తలుపు తెరవాలంటూ జలాశయం ప్రధాన ద్వారం వద్ద కాపలాగా ఉన్న ఎస్పీఎఫ్ సిబ్బందిని బెదిరిస్తూ గొడవకు దిగారు. అంతటితో ఆగకుండా ఏపీ వైపున ఉన్న లాంచీ స్టేషన్ నుంచి కొందరు పోలీసు అధికారులు కుడి ఎర్త్ డ్యాం పైకి చేరుకుని బలవంతంగా గేట్లను తెరిచారు. అడ్డుకోబోయిన ఎస్పీఎఫ్ సిబ్బందిపై దౌర్జన్యం చేసి సెల్‌ఫోన్లు లాక్కున్నారు. పోలీసులతోపాటు ఏపీ నీటి పారుదల శాఖ ఎస్ఈ, ఇతర సిబ్బంది కూడా వచ్చి కుడి కాల్వకు నీటిని విడుదలను చేసుకుంటామంటూ ఎస్పీఎఫ్ సిబ్బందితో గొడవకు దిగారు. అందుకు తమకు తెలంగాణ వైపు నుంచి నీటి పారుదల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలు లేవని ఎస్పీఎఫ్ సిబ్బంది సమాధానమిచ్చారు. అయినప్పటికీ ఏపీ పోలీసులు, అధికారులు ఆగకుండా ప్రధాన డ్యాంపైకి వచ్చి మొత్తం 26 గేట్లలో 13వ నెంబరు గేటు నుంచి ఏపీ రాష్ట్రానికి చెందుతుందని చెబుతూ.. ఆ ప్రాంతం వద్ద ముళ్ల కంచె వేసి బారికేడ్లను అడ్డుగా పెట్టారు. ఎన్నెస్పీ ఉద్యోగులను కూడా ప్రధాన డ్యాంపైకి రానివ్వలేదు. ఏపీ అధికారులు తమ పరిధిలోని కుడికాల్వ పవర్‌హౌస్ నుంచి విద్యుత్ సరఫరా చేశారు. డ్యామ్ నిర్వాహకులు కుడికాల్వ గేటు తాళాలు ఇవ్వకపోవడంతో ఐదో నంబరు గేటును పగలగొట్టి.. 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసుకున్నారు. గంటకు 1000 క్యూసెక్కుల చొప్పున నీటి విడుదలను పెంచుతూ రోజుకు 5,500 క్యూసెక్కుల చొప్పున పది రోజుల్లో 5 టీఎంసీల నీటిని కుడి కాల్వకు విడుదల చేయనున్నట్లు సమాచారం. ఏది ఏమైనా తెలంగాణా లో ఎన్నికల కు కొద్ది గంటలు ముందు జగన్ రెడ్డికి హఠాత్తుగా రాష్ట్ర హక్కులు,రైతులు గుర్తుకు వచ్చాయి. ఎన్నికల వేళ సాగునీటి ప్రాజెక్టుల సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు సృష్టించేందుకు వ్యూహం పన్నారు. ఈ పరిణామం రాష్ట్రానికి నీళ్లు సాధించేందుకు కాదు. పక్క రాష్ట్రంలో తన మిత్రుడు రాజకీయ ప్రయోజనాల కోసం అని అందరూ అభిప్రాయ పడుతున్నారు. తాగునీటి కోసం కుడి కాలువకు నీళ్లు విడుదల చెయ్యాలని ఎపి అధికారులు అడిగింది లేదు. తెలంగాణా ఇవ్వనని అనలేదు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్ర సాగునీటి ప్రయోజనాలు పట్టించుకోని జగన్ ప్రభుత్వం కీలక ఎన్నికల సమయంలో హడావుడిగా అర్ధరాత్రి సాగర్ 13 గేట్లు స్వాధీనం చేసుకొని తాగునీటి అవసరాలకోసం అంటూ 2000 క్యూ సెక్కులు నీటిని కుడి కాలువ నుంచి విడుదల చేశారు. సాగర్ కుడికాలువ నుంచి నీళ్లు విడుదల చెయ్యాలని తెలంగాణా అధికారులకు ఆంధ్రప్రదేశ్ ఇండెంటు పంపిన దాఖలాలు లేవు. నీటి విడుదలకు ఎలాంటి ఇబ్బందులు రాలేదు. ఉమ్మడి జలాశయాలను బోర్డుల పరిధిలోకి తీసుకురావాలని ఎప్పటినుంచో ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేస్తుంది. అయినా జగన్ రెడ్డి ఇంతవరకు గట్టిగా అడగలేదు. అటువంటి సియం జగన్ రెడ్డి ఇప్పుడు అర్ధరాత్రి నాగార్జున సాగర్‌పైకి పోలీసులను దండయాత్రకు పంపడంలో ఆంతర్యం ఏమిటో సమాధానం చెప్పాలి అని ప్రజలు అంటున్నారు.

# జగన్ రెడ్డిని గద్దె దించాలంటే దళితులంతా ఏకం కావాలి

**- నెల్లూరులో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దళిత శంఖారావం**

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్.ఎస్ రాజు**

నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో నిత్యం దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలు, ధమనకాండలకు, దళిత వ్యతిరేఖ నిర్ణయాలకు నిరసనగా టీడీపీ ఎస్సీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్.ఎస్ రాజు ఆధ్వర్యంలో తలపెట్టిన దళిత శంఖారావం కార్యక్రమం శుక్రవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా పట్టణంలోని జీపీఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్.ఎస్ రాజు మాట్లాడుతూ... చంద్రన్న ప్రభుత్వం తెచ్చిన 27 దళిత సంక్షేమ పథకాలను రద్దు చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి అని మండిపడ్డారు. రూ.33 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లించి దళితుల పొట్టకొట్టారని అన్నారు. 12 వేల ఎకరాల దళితుల అసైన్డ్ భూములు బలవంతంగా స్వాధీనం చేసుకోవడంతో పాటు... 50 వేల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా దళితులకు తీరని అన్యాయం చేశారని అన్నారు. దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉండటం బాధాకరమని ఎమ్.ఎస్ రాజు వ్యాఖ్యానించారు. 2024లో జరిగే ఎన్నికల్లో వైసీపీకి దళిత ఓటుతో బుద్ధి చెప్పాలని, దళితులంతా ఏకం కావాల్సిన అవసరం ఉందని, జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్.ఎస్ రాజు శ్రేణులకు పిలుపునిచ్చారు.

**రాజకీయ లబ్దికోసం దళితుల్ని బలిపెడుతున్న జగన్ రెడ్డి : సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

నాలుగేళ్లలో జగన్ రెడ్డి అనేక దళిత విద్రోహ చర్యలకు పాల్పడ్డారని, దానిపై దళితుల్లో తీవ్రమైన వ్యతిరేకత పెరుగుతుందని, కాబట్టే ప్రజల దృష్టి మళ్లించడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన రాజకీయ లబ్దికోసం దళితులను బలిపెట్టడానికి కూడా జగన్ రెడ్డి సిద్దమయ్యాడని, అంబేడ్కర్ విదేశీ విద్యపై లోకేష్ అనని మాటలను వక్రీకరించి దుష్ప్రచారం చేయాలని కుట్ర చేశారని అన్నారు. లోకేష్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసరడంతో వైసీపీ నేతలు తోకముడిచి పరారయ్యారని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోవూరు నియోజకవర్గం ఇంచార్జ్



పోలంరెడ్డి దినేష్ రెడ్డి, గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ పాశిం సునీల్ కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దావ పెంచల్ రావు, నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి దార విజయ్ బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి క్రిష్ణ, రాష్ట్ర కార్యదర్శి మైకెల్, సైలెంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ఘనస్వాగతం పలికిన ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల టీడీపీ అధ్యక్షులు



**గన్నవరం (చైతన్యరథం):** టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు శుక్రవారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టులో టీడీపీ శ్రేణుల కోలాహలం కనిపించింది. గన్నవరం ఎయిర్ పోర్టులో చంద్రబాబుకు తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. జై చంద్రబాబు జై జై చంద్రబాబు అంటూ టీడీపీ నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ చంద్రబాబుకు స్వాగతం పలికారు.

## రూరల్ మండలాల్లో తాగు నీటి సమస్య లేకుండా మంచినీటి ట్యాంకర్లు పంపిణీ

**- ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని)**

**విజయవాడ (చైతన్యరథం) :** విజయవాడ పార్లమెంట్ పరిధిలో 13 కోట్లతో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రతి గ్రామానికి వాటర్ ట్యాంకర్లును పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) తెలిపారు. జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు , మైలవరం నియోజకవర్గ గ్రామాలలోని ప్రజల త్రాగు నీటి అవసరార్థం 8 వాటర్ ట్యాంకర్లు ను గ్రామ పంచాయతీలకు ఎంపీ కేశినేని అందచేశారు. అనంతరం ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ.. గతంలో కూడా మంచిట్యాంకర్లను పంపిణీ చేశాను. సుమారుగా 150 పైచిలుకు మంచినీటి ట్యాంకర్లను పంపిణీ చేశాము. ఈ ట్యాంకర్లను దఫ దఫాలుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసిన కారణంగా ఈ ట్యాంకర్ల పంపిణీ చేసే కార్యక్రమం ఆపేయడం జరిగింది. ఆ టైంలో ట్యాంకర్లు పంపిణీ చేయడం మంచిది కాదని కార్యక్రమాన్ని నిలిపివేశాను. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు బయటకు రావడంతో మళ్లీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను. కొన్ని గ్రామాల్లో రైతులు నీరు లేక ఎండి పోయిన తమ పంటలను కాపాడు కోవడం కోసం వాటర్ ట్యాంకర్లు ను వాడుకోవటం సతోషించదగ్గ విషయం. 2024 జనవరి నెల చివర కల్లా విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామానికి వాటర్ ట్యాంకర్ ని అందజేస్తాం. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరామ్



తాతయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మసాని సుభారావు, పశ్చిమ నియోజకవర్గ నాయకులు ఎంఎస్ బేగ్, మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణ, కొండపల్లి మున్సిపల్ చైర్పర్సన్ చిట్టిబాబు, చందర్లపాడు మాజీ జడ్పిటిసి వాసిరెడ్డి ప్రసాద్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు సోలంకి రాజు, తదితర నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఇసుక కొండలు వెలుస్తున్నాయి : సౌమ్య

**కంచికచర్ల (చైతన్యరథం) :** చెవిటికల్లు నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద అధికార పార్టీ నేతల ధన దాహార్తికి పక్క రాష్ట్రాలకు అక్రమంగా తరలి వెళ్ళిపోతున్న ఇసుక లారీలను జనసేన, తెదేపా నేతల బృందంతో కలిసి అడ్డుకున్నామని వెంటనే ఆ వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించాలంటూ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యకర్తలతో కలిసి రోడ్డుపైనే లారీలను నిలిపేశారు. ఆమె మాట్లాడుతూ.. అధికార పార్టీ నేతలు ఈ ఇసుక అక్రమ రవాణాకు మాకు ఏమి సంబంధం లేదంటూ నీతి వాక్యాలు పలుకుతారు. అధికారులకు ఫోన్ చేస్తే కనీసం ఫోన్ ఎత్తి సమాధానం చెప్పే పరిస్థితి లేదు. వీరి ఇసుక అక్రమ రవాణాలకు రోడ్లు మొత్తం పూర్తిగా ధ్వంసమైపోయి పెద్ద పెద్ద గుంటలు పడ్డాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ గుంటలలో పడి వేలాదిగా రోడ్డు ప్రమాదాలు, ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆమె అన్నారు. ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఎవరు దిక్కు.. చనిపోయిన ఆ తల్లిదండ్రుల, భార్య బిడ్డల ఆత్మ శోకాన్ని ఎవరు తీరుస్తారు. నియోజకవర్గంలో కొండలు కరిగిపోయి లోయలు ఏర్పడ్డాయి. మున్నలూరు, మొగులూరు, కీసర మాతో రండి ఇసుక కొండలను చూపిస్తాం. మీ ఇసుక కొండల దెబ్బకి గ్రామాలు గ్రామాలు రోడ్లు నాశనం అయిపోయాయన్నారు. మున్నలూరు గ్రామం వెళ్దాం పదండి...అధికార పార్టీ నేతల ధన దాహార్తికి వారు చేసే అక్రమ ఇసుక దందాలకి ఎంతోమంది ప్రాణాలు గాలిలో



కలిసిపోతున్నాయి. మళ్లీ ఇదే అధికార పార్టీ నేతలు పిల్లి పాలు తాగుతూ నన్నెవరూ చూడట్లేదు అన్న చందంగా మాట్లాడుతున్నారు ఇసుక రవాణా చేస్తున్న ఏ ఒక్క లారీకి కూడా అనుమతుల పత్రాలు లేవు. వాళ్లు చూపించే జేపీ సంస్థ అనుమతుల కాగితాలు మే నెల మూడవ తారీఖుతోనే గడువు ముగిసిపోయింది

దీని కాంట్రాక్టర్ ఎవరు? ఎక్కడికి తరలి వెళ్ళిపోతుంది ఇసుక అధికారులు వెంటనే స్పందించాలని, ప్రతి ఒక్కదానికి సమాధానం తప్పక చెప్పి తీరాల్సిందేనని ఆమె అన్నారు.

అధికారుల వెంటనే వాహనాలను స్వాధీన పరచుకోని శాఖపరమైన చర్యలు తీసుకోవాలి. ఈ ఉద్యమం తీవ్ర రూపం దాల్చక మునుపే ఇసుక అక్రమ రవాణాలను నిలిపివేయాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## మానవత్వం చాటుకున్న ధూళిపాళ్ళ



**- యువకుని మృతదేహం తరలింపుకు సొంత వాహనం ఇచ్చిన నరేంద్ర కుమార్**

**పొన్నూరు (చైతన్యరథం):** శుద్ధపల్లి గ్రామంలో క్వారీ గుంతలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన విషయంలో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారు మానవత్వం చాటుకున్నారు. సుద్ధపల్లి గ్రామంలో అక్రమంగా తవ్విన క్వారీ గుంతలో పడి తోట మహేష్ అనే యువకుడు గురువారం గల్లంతవగా శుక్రవారం ఉదయం మహేష్ మృతదేహాన్ని గ్రామస్తులు వెలికి తీశారు. సంఘటన స్థలాన్ని చేరుకున్న ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మహేష్ కుటుంబ సభ్యుల్ని, బంధువుల్ని ఓదార్చే ప్రయత్నం చేశారు. చేతికి అంది వచ్చిన కుమారుడు మహేష్ మృతిని జీర్ణించుకోలేక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలపించిన తీరు ప్రతి ఒక్కరికి కన్నీరు తెప్పించింది. యువకుని మృతదేహం తరలించేందుకు వాహనం అందుబాటులో లేకపోవడంతో ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ స్పందించి మహేష్ మృతదేహాన్ని తరలించేందుకు తన సొంత వాహనాన్ని సమకూర్చి మానవత్వం చాటుకున్నారు. మహేష్ మృతితో తీవ్ర విషాదం నెలకొల్పటంతో గ్రామస్తులను సైతం ఓదార్చేందుకు స్థానికుల ద్విచక్ర వాహనంపై వెళ్లి మహేష్ కు నివాళు లర్పించడమే కాకుండా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## అల్లాహ్...చంద్రబాబుని ఆశీర్వదించు!

**-మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె హబీబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు**



**విజయవాడ పశ్చిమ (చైతన్యరథం):** అల్లాహ్...మా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని ఆశీర్వదించమని మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె హబీబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రత్యేక ప్రార్థనలకు ముఖ్య అతిథులుగా పశ్చిమ నియోజకవర్గం మైనార్టీ నేత ఎం.ఎస్ బేగ్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యానిర్వాహక కార్యదర్శి మీర్జా ముజఫర్ బేగ్ హాజరయ్యారు. ఇంతకు ముందు కన్నా వేగంగా చంద్రబాబు నాయుడు మళ్లీ ప్రజల చెంతకు వచ్చేలా ఆయురారోగ్యాలు, శక్తి యుక్తులు ప్రసాదించాలని అల్లాను వేడుకున్నారు. శుక్రవారం నాటి పవిత్ర నమాజు అనంతరం షేక్ హబీబ్ ఆధ్వర్యం లో స్థానిక పంజా సెంటర్ లో వేంచేసిన ప్రసిద్ధ దర్గాలో వందలాది ముస్లింలు,పార్టీ శ్రేణుల నడుమ ఈ ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమం జరిగింది. ధర్మ యుద్ధంలో ముష్కరులతో పోరాడి...పోరాడి చివరకు బాహ్య ప్రపంచాన అడుగడుగున చంద్రబాబుకు రాబోయే రోజుల్లో మరింత కరుణాకటాక్షాలు ప్రసాదించాలని అల్లాహ్ ను ఈ సందర్భంగా వేడుకున్నారు.అందరికీ మేలు చేయాలనే సంకల్పం,ఆశయ సిద్ధి, లక్ష్యం కొందరికే ఉంటుందని, ఆ కొందరిలో అగ్ర భాగాన చంద్రబాబు నిలుస్తారని ఈ సందర్భంగా వారు అన్నారు. అటువంటి అరుదైన చంద్రబాబుకి నిండా నూరేళ్లు మనో ధైర్యాన్ని, ధైర్య సాహసాలను అందించాలని ప్రార్థించారు.

రాష్ట్రాన్ని ముఖ్యంగా పేదలు వ్యాపారులు అన్ని వర్గాలను జలగల్లా పట్టిపీడిస్తున్న ముష్కర్ల భరతం పట్టేలా తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉండాలని ఎం.ఎస్ బేగ్ ఈ సందర్భంగా అల్లాను మనసా వాచా ప్రార్థించడం జరిగింది.

## గిరిజన కార్పొరేషన్ ను నిర్వీర్యం చేస్తున్న జగన్ ప్రభుత్వం

**- టీడీపీ హయాంలో కళకళలాడిన కార్పొరేషన్ నేడు ఈగలు తోలుకుంటోంది**

**- నాలుగున్నరేళ్లలో నలుగురు గిరిజనులకు కూడా సబ్సడీ రుణాలు ఇవ్వలేదు**

**- రాష్ట్ర టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. ధారు నాయక్**

**విజయవాడ (చైతన్యరథం):** జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత గిరిజనులకు కష్టాలు మొదలయ్యాయని, గిరిజనులకు సంబంధించిన 16 సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా కేంద్రం నుంచి వచ్చిన ఎన్ఎస్‌టీఎఫ్‌డీసీ నిధులను దారిమళ్లించారని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.ధారు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగున్నరేళ్లలో గిరిజన కార్పొరేషన్ నుంచి నలుగురు గిరిజనులకు కూడా సబ్సిడీ రుణాలు మంజూరు చేయలేదన్నారు. ”టిడిపి ప్రభుత్వంలో కార్పొరేషన్ ద్వారా అమలు చేసిన గిరిజన సంక్షేమ పథకాల లబ్ధిదారులతో జిల్లా గిరిజన సంక్షేమ (డీటీఎబ్ల్యూ) ఆఫీసులు కళకళలాడగా నేడు జగన్ పాలనలో ఈగలు తోలుకుంటున్నాయి.

టీడీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్ ద్వారా గిరిజనులకు సబ్సిడీ లోన్లు, భూమి కొనుగోలు పథకం ద్వారా భూమిలేని నిరుపేదలకు గిరిజనులకు భూ పంపిణీ చేయడం జరిగింది. రూ. 526 కోట్లతో రెండు లక్షల ఎకరాల్లో కాఫీ తోటలు పెంపకానికి కార్పొరేషన్ ప్రోత్సహించింది. రూ.242 కోట్లతో డెయిరీలు, రూ.31 కోట్లతో పౌల్ట్రీలు అభివృద్ధి చేశాం. చింతపల్లి ఏజెన్సీ ప్రాంతంలో రూ.15



కోట్లతో ఆర్గానిక్ కాఫీ పంటను అభివృద్ధి చేశాం. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 20 వేల మంది గిరిజన యువత శిక్షణ పొంది 4 వేల మంది వివిధ ప్రైవేటు ఉద్యోగాలు పొందారు. “ కానీ, నేడు గిరిజన కార్పొరేషన్‌కు జగన్ అనే గ్రహణం పట్టుకుని దాని అస్తిత్వమే కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఓ వైపు సంక్షేమ పథకాలు అమలు కాక మరోపైపు స్వయం ఉపాధి కార్యక్రమాలు లేక రాష్ట్రంలో గిరిజనులు వలసలబాట పట్టారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన యువత గంజాయికి బానిసలై వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు.

రాష్ట్రంలో దాదాపు 15 వేల గిరిజన బ్యాక్ పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని భర్తీ చేసే ఆలోచనలో జగన్ రెడ్డి లేరు. జీ.వో నెం.3 ను అటెకెక్కించారు. ఇప్పటికైనా వైకాపా ప్రభుత్వం తమ తప్పు తెలుసుకుని గిరిజన కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి స్వయం ఉపాధి కార్యక్రమాల అమలు చేపట్టాలి. లేని పక్షంలో కార్పొరేషన్ ముట్టడి చేస్తాం...వైకాపా ప్రభుత్వానికి గిరిజనుల సత్తా చూపెడతాం.“ అని ధారు నాయక్ హెచ్చరించారు.

## టీడీపీ, లోకేశ్ ప్రజాదరణకు
# యువగళం జనసందోహమే నిదర్శనం

**- పిఠాపురం నియోజకవర్గంలో యువగళం ఏర్పాట్లపై ప్రత్తిపాటి సమీక్ష**




**పిఠాపురం (చైతన్యరథం):** వైసీపీ కుట్రల్ని ఛేధించుకుని దిగ్విజయంగా సాగిపోతున్న యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి వస్తోన్న స్పందన, అభిమానాలే తెలుగుదేశం పార్టీ, లోకేశ్‌కు ఉన్న ప్రజాదరణకు నిదర్శనమని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కూడా తిరిగి కార్యక్షేత్రంలోకి దిగితే వైసీపీ మూలాలు గల్లంతు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలో శనివారం నుంచి జరగనున్న టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ఏర్పాట్లపై ఆ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులతో జోన్-2 ఇన్‌ఛార్జిగా ప్రత్తిపాటి పుల్లారావు సమీక్షించారు. పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలంయలో మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తితో కలిసి పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. భేటీలు, సమీక్షలు, మాటామంతీ కార్యక్రమాల ఏర్పాట్లపై ప్రత్తిపాటి పలు సూచనలు చేశారు. టీడీపీ, జనసేన శ్రేణులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. టీడీపీ, జనసేన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాదయాత్రలో పెద్దఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబరు 2న పిఠాపురం మండలం చిత్రాడ గ్రామానికి పాదయాత్ర చేరుకుంటుందన్నారు. అక్కడి నుంచి పిఠాపురం మీదుగా నవఖండ్రవాడ, కొత్తపల్లి మండలం కొండెవరం, కొత్తపల్లి మీదుగా ఉప్పాడ చేరుకుంటుందన్నారు. శనివారం సాయంత్రం 5 గంటలకు ఉప్పాడ ప్రధాన కూడలిలో లోకేశ్ బహిరంగ సభ ఉంటుందన్నారు. అనంతరం ఉప్పాడలో బహిరంగ సభ జరిగే ప్రాంతాన్ని టీడీపీ నేతలతో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. అనంతం మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి ప్రభుత్వం మారాక వైసీపీ నాయకులు, వారికి తొత్తులుగా మారిన కొందరు అధికారులపై పెట్టే కేసుల్ని ఎదుర్కోవడానికి వారి జీవితకాలాలు కూడా సరిపోవని హెచ్చరించారు. పరిస్థితులు గమనించుకుని ఇకనైనా ఎవరి హద్దుల్లో వారుంటే మేలని, లేదంటే తర్వాత వాళ్లను ఎవ్వరూ కాపాడలేరని హితబోధ చేశారు. రాబోయే తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం అభివృద్ధి - సంక్షేమంతో పాటు వైకాపా, కొందరు అధికారుల అయిదేళ్లుగా చేసిన ప్రతి దానికి రిటర్న్‌గిఫ్ట్‌లు తప్పకుండా అందించే కార్యక్రమం ఉంటుందన్నారు.

## నీళ్లతో రాజకీయ పంట పండించే అపర మేధావి జగన్

**- నాలుగున్నరేళ్లుగా ఏపీ హక్కులు తాకట్టుపెట్టి ఇప్పుడు వివాదాన్ని రెచ్చగొడతారా?**

**- జగన్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన జీ.వీ ఆంజనేయులు**



**పల్నాడు (చైతన్యరథం):** పంటలు పండించే నీళ్లతో రాజకీయ పంట పండించే ఆపార మేధావి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీ.వీ ఆంజనేయులు ఎద్దేవ చేశారు. శుక్రవారం పల్నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... నాగార్జున సాగర్ కుడి కాలువకు, ఎడమ కాలువకు తేడా తెలియని మంత్రులు ఏపీలో ఉన్నారన్నారు. అసలు నీళ్లే లేని చోట వివాదాలా అని ప్రశ్నించారు.

ఏపీ హక్కులను నాలుగున్నరేళ్లుగా తాకట్టు పెట్టి ఇప్పుడు నీటి వివాదాన్ని రెచ్చగొడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డెల్టాకు ఆరుతడి పంటకైనా నీరివ్వాలని రైతులు ఆందోళన చేస్తున్నా జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. తెలంగాణలో అక్రమంగా ప్రాజెక్టులు నిర్మిస్తున్నా సీఎం జగన్ మౌనం వహిస్తూ ఇప్పుడు పోలీసులతో దండయాత్ర చేయించడంలో ఆంతర్యం ఏమిటి అని జీ.వీ ఆంజనేయులు నిలదీశారు.

## తాడేపల్లి పట్టణం 14వ వార్డు నివాసితులకు లోకేష్ సహకారంతో తాగునీరు సరఫరా




**- మంచినీటి ట్యాంకర్‌ను పంపించి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్**

**తాడేపల్లి (చైతన్యరథం):** తాడేపల్లి పట్టణంలోని 14వ వార్డు ముగ్గురోడ్డు కాలనీ నివాసితులకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో వాటర్ ట్యాంకర్ ద్వారా శుక్రవారం తాగునీటిని సరఫరా చేయించారు. తాగునీటిని సరఫరా చేసే ఫైపులైన్లు మరమ్మత్తులకు గురికావడంతో ముగ్గురోడ్డు కాలానీ నివాసితులు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. జలధార పేరుతో మంచినీటి ట్యాంకర్‌ను పంపించి తాగునీటిని సరఫరా చేయించారు. వాటర్ ట్యాంకర్‌ను పంపి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకే?ష్‌కు ముగ్గురోడ్డు కాలనీ నివాసితులు ధన్యవాదములు తెలిపారు.

# ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

**- జగన్ ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదల్కెంది**

**- వచ్చేది టీడీపీ... జనసేన కూటమి ప్రభుత్వమే**

**- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి... అనుశ్రీ**



**రాజమహేంద్రవరం (చైతన్యరథం) :** జగన్ నిరంకుశ పాలనతో విసిగిపోయిన ప్రజలు మార్పు కోరుకుంటూ తెలుగుదేశం పార్టీ- జనసేన పార్టీ కూటమి ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ నగర ఇన్‌ఛార్జ్ అత్తిలి సత్యనారాయణ (అనుశ్రీ సత్యనారాయణ) అన్నారు. తెలుగుదేశం - జనసేన కూటమి నేతృత్వంలో స్థానిక 24వ డివిజన్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎప్పుడో తిరుగుబాటు మొదల్కెందని, అయితే 2024లో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ-జనసేన కూటమికి ఓట్లు వేసి గెలిపించేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, జగన్ పెట్టే ఇబ్బందుల నుంచి ప్రజలు బయటపడాలన్నా మార్పు అనేది అవసరమన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, ఇంటి పన్ను, చెత్త పన్ను అంటూ ప్రభుత్వం సామాన్యుడిపై పెను భారం మోపిందని మండిపడ్డారు. పెరిగిన ఖర్చులతో బతకడం కష్టంగా మారిందన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలపై ఎటువంటి భారం లేకుండా సంక్షేమ పాలన అందిస్తామన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామని, జగన్ 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచేశాడని... బిల్లు పట్టుకుంటే షాక్ కొడుతుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గించడం జరుగుతుందన్నారు. రాక్షస పాలన సాగిస్తున్న వైసీపీని ప్రజలు శాశ్వతంగా నమ్మబోరని, వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ పతనం కావడం ఖాయమన్నారు. టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు మాట్లాడుతూ అరాచక పాలన సాగిస్తున్న వైసీపీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ప్రజలకు సుస్థిర పాలన అందుతుందన్నారు. రాష్ట్రంలో వైసీపీ నాలుగేళ్ల పాలనలో అరాచక, అవినీతి అక్రమాలకు పాల్పడుతోందని, ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని, చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు.

## కమీషన్ల కక్కుర్తికి కర్షకులు బలి

**- మొన్నటి వరకు నీరివ్వకుండా వేధించారు**

**- ఇప్పుడు పంట కొనుగోలు చేయకుండా ఇబ్బందులు**



**పామర్రు (చైతన్యరథం):** కడుపు నింపే రైతన్నని వేధించే ప్రభుత్వాలు బాగుపడిన చరిత్ర లేదు. నిన్నటి వరకు పంట ఎండిపోతోంది మహాప్రభో అంటూ రోదించినా.. ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎలాగో లా రైతులు శ్రమించి పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ముందుకు రాకుండా, మిల్లర్లకు బిల్లులు చెల్లించకుండా కన్నీరు పెట్టించడం అత్యంత దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా ఇంఛార్జి ధ్వజమెత్తారు.

నియోజకవర్గం వ్యాప్తంగా రైతులు పంటను ఇళ్ల ముందు పెట్టుకుని మిల్లర్ల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం గత బకాయిలు చెల్లిస్తే తప్ప ఇప్పుడు ధాన్యం కొనుగోలు చేయమని మిల్లర్లు తేల్చి చెబుతున్నారు. తుపాను హెచ్చరికలు ఒకవైపు, కనీసం ధాన్యం ఎత్తుకోవడానికి సంచులు లేని దుస్థితి మరోవైపు రైతుల కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. వారం రోజులుగా మిల్లర్ల కోసం రైతులు కళ్లలో ఒత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. అయినా స్థానిక ఎమ్మెల్యే కన్నెత్తి కూడా చూడడం లేదు. కమిషన్ల కక్కుర్తి కోసం రైతుల్ని ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యే కైలేకి, సీఎం జగన్ రెడ్డికి తగిన శాస్తి తప్పదని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు.

## దుర్గాఘాట్‌లో వన సమారాధన వ్రతాలను వెల్లంపల్లి అడ్డుకోవడం దుర్మార్గం

**- నెల్లూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం**

**నెల్లూరు (చైతన్యరథం):** నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు జిల్లా వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ పెట్టడం జరిగింది.మాజీ మంత్రి ఎమ్మెల్యే అధికార పార్టీ నాయకుడు వెల్లంపల్లి శ్రీనివాస్ ఆర్యవైశ్యులకు ద్రోహం చేస్తున్నారని, విజయవాడ దుర్గా ఘాట్లో కొంతమంది ఆర్యవైశ్యులు కార్తీక వన సమారాధన వ్రతాలు చేసుకుంటుంటే అడ్డుపడటం దుర్మార్గం దీనిని నెల్లూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం పూర్తిగా ఖండిస్తుందన్నారు. అంతేకాదు మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల అధికారంలో వైశ్యులకు ఏమి చేయలేదని చెప్పి నోరు పారేసుకున్న వెల్లంపల్లి శ్రీనివాస్ జాగ్రత్త.. వాస్తవాలు తెలుసుకో.. నీకు విషయ జ్ఞానం లేదని చెప్పి హెచ్చరిస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు ఏదైనా జరిగింది మంచి చేసింది తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబునాయుడు మాత్రమే అని తెలియజేస్తున్నాను. మీకు కావాలంటే 218 పేజీల బుక్కు మీకు ఇస్తా ఆర్యవైశ్యులకు తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబునాయుడు, ఏమేం చేసిందో క్లియర్ గా తెలియజేస్తాం. ఆర్యవైశ్యులను అడ్డం పెట్టుకొని సంపాదించి, వారిని అణిచివేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని అన్నారు.




ఆర్యవైశ్య కులవృద్ధుడు రోశయ్య చనిపోతే కనీసం ఆయనకి నివాళులర్పించలేని దుస్థితి మీ పార్టీది.. నీది...ఈ రాష్ట్రంలో ఆర్యవైశ్యుల్ని కాపాడాలన్న ఆర్యవైశ్యులకు ఏమైనా చేయాలన్న ఒక్క తెలుగుదేశం పార్టీ చంద్రబాబు. నాయుడు, లోకేష్ బాబు మాత్రమే చేయగలరు.ఈ విధంగా మా నాయకుడు చంద్రబాబు మీద నువ్వు నోరు పారేసుకుంటే జాగ్రత్త.. నీ సంగతి తేలుస్తామని చెప్పి నెల్లూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో మెంటా వీరబ్రహ్మాం గుప్తా, అబ్బాయి నాయుడు , మునీర్ , మీరా మొహిద్దిన్, పుడమాల రమేష్, గ్రంధి శ్రీధర్, మిర్చి రవి, ముస్తాక్ బాయ్, ఎం సి సుబ్రహ్మణ్యం, శ్రావణ చంద్ర, నారా శ్రీనివాసులు నాయుడు ,సుధాకర్ చౌదరి, రంగ మన్నార్ పాల్గొనడం జరిగింది.

## వచ్చే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పాలి

**- ఆళ్లగడ్డలో భూమా అఖిలప్రియ ఇంటింటి ప్రచారం**

**ఆళ్లగడ్డ (చైతన్యరథం):** అరాచక పాలన సాగిస్తున్న వైసీపీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా శుక్రవారం నియోజకవర్గంలోని రుద్రవరం మండలం చిన్నకంబాలురు గ్రామంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పర్యటించారు. ప్రజావేదిక నిర్వహించి తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. నిత్యం ప్రజలకు అబద్ధాలు చెబుతూ వైసీపీ పాలన సాగుతోందన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ప్రజలకు సుస్థిరపాలన అందుతుందన్నారు. సీపీ అధికారంలోకి వచ్చాక గ్రామాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం నాశనమైందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానంటడంతో పేదలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు.



### ఓటర్ వెరిఫికేషన్‌కు

## వైసీపీ నాయకులు కావాలనే అడ్డు తగులుతున్నారు

**- డిసెంబర్ 9 తర్వాత పెద్ద ఎత్తున ప్రతి దాడులకు దిగుతాం..**
**- ఓటర్ వెరిఫికేషన్ జరగకుండా ఉండేందుకే కార్యకర్తలపై దాడులు చేస్తున్నారు**
**- స్వేచ్ఛగా తిరిగి ఓటర్ వెరిఫికేషన్ చేసుకునే హక్కు అన్ని పార్టీలకు వుంది..**
**- వైసీపీ చేర్చిన దొంగ ఓట్లు బయటపడతాయని కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు..**
**- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ధ్వజం..**



**నెల్లూరు (చైతన్యరథం):** ఓటర్ వెరిఫికేషన్‌కు వైసీపీ నాయకులు కావాలనే అడ్డు తగులుతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మండిపడ్డారు..నెల్లూరు సిటీ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ అబ్బ జాగీర్ కాదని , ఓటర్ వెరిఫికేషన్ ను అడ్డుకునేందుకే మా కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ 9 దాకా కార్యకర్తలందరూ ఓటరు వెరిఫికేషన్ చేయాలని.. అయన సూచించారు.. ఎమ్మెల్యే అనిల్ చేర్చిన దొంగ ఓట్లు బయట పడతాయని మా కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు.. డిసెంబర్ 9 తర్వాత వైసీపీ నేతలపై ప్రతి దాడులకు పాల్పడతామని ఆయన హెచ్చరించారు.. అనిల్ ఎన్ని కుట్రలు చేసినా ఎంత రౌడీయిజం చేసినా.. వచ్చే ఎన్నికల్లో మాజీ మంత్రి పొంగూరు నారాయణ గెలుపును ఆపలేరని జోస్యం చెప్పారు.. 50వేల పైచిలుకు మెజార్టీతో నారాయణ గెలవబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.. వైసీపీ చేస్తున్న దాడులను ప్రజలందరూ గమనిస్తున్నారని.. వచ్చే ఎన్నికల్లో చంపచ్చులు మనిపిచ్చేలా బుద్ధి చెబుతారని కోటంరెడ్డి విమర్శించారు.. 43,14 డివిజన్లో వాటర్ వెరిఫికేషన్ కి వెళ్ళిన టిడిపి కార్యకర్తలపై వైసీపీ గుండాలు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.. కార్యకర్తలకు అండగా ఉంటానని.. ఎవరికి ఏ సాయం కావాలన్నా తనకు ఫోన్ చేయాలని కోటంరెడ్డి పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మామిడాల మధు,జాకీర్, కువ్వారపు బాలాజీ,నౌషాద్, జాఫర్,సత్యనాగేవార్ రావ్,డివిజన్ ముఖ్య నేతలు క్లస్టర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపు, చేర్పుల పై అప్రమత్తంగా ఉండండి

**- నేడు, రేపు జరిగే ఎన్నికల స్పెషల్ డ్రైవ్ లో బూత్ ఏజంట్లు హాజరు కావాలి**
**- గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర**

**గుంటూరు (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్‌లో అధికార దాహం కోసం మరలా కుయుక్తులు పన్ని ఓట్ల తొలగించి, దొంగ ఓట్లను చేర్చి గెలవాలన్న వైసిపి కుట్రలపై టీడీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర సూచించారు. శుక్రవారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో పరిశీలకులు సింహాద్రి కనకాచారితో కలిసి నియోజకవర్గ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ... ఈ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలు ఒక దుర్మార్గపు ఆలోచనలు కలిగిన కాలకేయులు లాంటి వైసీపీ నేతలతో అని, అధికారం కోసం ఎంతకైనా తెగించే వ్యక్తులు వైసీపీ నేతలు అన్నారు. పార్టీ నేతలు, ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వైసీపీ నేతలను ఎదుర్కొనే సత్తా జనసేన, టీడీపీకి మాత్రమే ఉందన్న భయంతో ఓట్లను తొలగింపు, దొంగ ఓట్ల చేర్పులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు, రేపు జరిగే ఎన్నికల స్పెషల్ డ్రైవ్ లో బూత్ ఏజంట్లు హాజరయ్యి అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్,బూత్ మరియు డివిజన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



## టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం !



**- చీరాలలో ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ**

**చీరాల (చైతన్యరథం):** పేదల సంక్షేమం టీడీపీ పాలనతోనే సాధ్యమని చీరాల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎం.ఎం కొండయ్య వ్యాఖ్యానించారు. చీరాల పట్టణంలోని రాంనగర్ లో భవిష్యత్తు గ్యారెంటీ – ఊరువాడ ప్రజాచైతన్య సదస్సు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మినీ మేనిఫెస్టోలోని విషయాలను నాయకులు ఇంటింటికి వెళ్లి వివరించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని, టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు సంక్షేమ పథకాలు అందజేయనున్నట్లు తెలిపారు.

మంచి పరిపాలన ప్రజలకు చేరువ కావాలని మహిళలకు రక్షణ, నిరుద్యోగులకు ఉపాధి పొందాలంటే టీడీపీకి మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో యువ నాయకులు యం. గౌరీ అమర్నాథ్, అనపర్తి వనజ, అనపర్తి రత్నబాబు, ఉసురుపాటి సురేష్, అనపర్తి ప్రసాద్, గంజి పురుషోత్తం, రబ్బవరపు సుధాకర్, పులిపాటి శేఖర్, సిరిమల్ల మాణిక్యాలరావు, నూతక్కి ఏసోబు, కుంచాల రామాంజనేయులు, తేళ్ల లూథర్, పల్లగొర్ల బాలసుబ్రమణ్యం, మద్దిన వెంకటేశ్వరరావు, చౌటపల్లి సుబ్బారావు, ఉసిరిపాటి సన్నీ, లావేటి శ్రీనివాస తేజ, నరాల తిరుపతి రాయుడు, పావులూరి రవీంద్ర, నందం లావణ్య, పడవల లలిత, అవ్వారు శివకుమారి, కూరపాటి వరలక్ష్మి ఆకురాతి సుజాత పడవల లలిత షేక్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధనకై ఐక్యంగా ఉద్యమించండి!

**- సర్పంచులకు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ పిలుపు - సర్పంచ్ ల రెండో దశ ఉద్యమం ప్రారంభం**




**తిరుపతి (చైతన్యరథం):** రాష్ట్రంలో సర్పంచుల సమస్యలపై ఐక్యంగా పోరాడేందుకు డిసెంబరు 1 నుంచి రెండో దశ ఉద్యమం చేపట్టడం జరిగిందని ఏపీ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం తిరుపతి పట్టణంలోని హోటల్ కోలా గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఏపీ సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు లేక గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని, అభివృద్ధి కుంటుపడిందని మండిపడ్డారు. పట్టణాలకు గ్రామీణజనం వలస బాట పట్టారని, ఈ దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీలకు ఇవ్వాల్సిన వాటా నిధులు ఇవ్వకపోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులు రూ.8,629 కోట్లు దొంగిలించిన వైసీపీ ప్రభుత్వం సొంత పథకాలకు వాడుకుందని మండిపడ్డారు. సచివాలయ వ్యవస్థను, వలంటీర్లను ప్రవేశపెట్టి ఉద్దేశపూర్వకంగా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి, సర్పంచులను ఉత్సవ విగ్రహాల్లా మార్చివేసిందని ఆక్రోశించారు. కాబట్టి రాజకీయాలకతీతంగా సర్పంచులు ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. మన గ్రామాల ప్రజల అభివృద్ధి కోసం, నిధులు, విధులు, అధికారాల సాధన కోసం రాష్ట్రంలోని 12,918 మంది సర్పంచులు రాజకీయాలకతీతంగా ఏకమై, ఐక్యంగా, ఉమ్మడిగా 16 డిమాండ్ల సాధన కోసం ఉద్యమించాలని అందుకోసం 1 – 12 – 2023 నుంచి రాష్ట్రంలోని సర్పంచులందరూ రెండో దశ ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని రాష్ట్రంలోని అన్ని పార్టీల సర్పంచులకు పిలుపునిస్తున్నామని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.

## బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి :పార్థసారథి

**- బీసీల బాంధవుడు మన చంద్రన్న**



**పెనుకొండ (చైతన్యరథం):** బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు బ్యాక్ బోన్ క్లాసెస్ అనే పుస్తకాన్ని పరిగి మండల కేంద్రంలోని బీరలింగేశ్వర కల్యాణ మండపం నందు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజక వర్గం ఇంచార్జి బికె. పార్థసారథి బీసీ నాయకుల కార్యకర్తల సమక్షంలో విడుదల చేయడం జరిగింది... పార్థసారథి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి బీసీల గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని తెలిపారు.బీసీ లపై జగన్ రెడ్డి ఆయన సామంత రాజుల పెత్తనం ఏంటని నీలదీశారు ఎన్నికలు సమీపిస్తున్నాయనే జగన్ బీసీల జపం మొదలు పెట్టారని ఆరోపించారు తడిగుడ్డతో బీసీల గొంతు కోసిన ఘనత జగన్ ది అని ఎద్దేవా చేశారు.

# భారత్‌లో 2028 'కాప్33' సదస్సు

- దుబాయ్ కాప్28లో మోదీ కీలక ప్రతిపాదన
- దుబాయ్‌లో మోదీకి ఘనస్వాగతం పలికిన ప్రవాస భారతీయులు
- దుబాయ్‌లో 21 గంటల సమయం గడపనున్న మోదీ

**న్యూఢిల్లీ:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గురువారం రాత్రి ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి బయలుదేరి దుబాయ్ వెళ్లారు. ఈ నేపథ్యంలో దుబాయ్ లో దిగిన భారత ప్రధానికి అక్కడ ఘన స్వాగతం లభించింది. విమానాశ్రయ 'ప్రాంగణమంతా ప్రవాస భారతీయుల మోడీ అనే నినాదాలతో మారు మోగింది.కాగా దుబాయ్ పర్యటనలో ఉన్న మోడీ అరబ్ దేశంలో మొత్తం 21 గంటల సమయం గడపనున్నారు. అందులో భాగంగా అరబ్ దేశం లోని నాలుగు చోట్ల దౌత్య పరమైన అంశాలపై ప్రసంగిస్తారు. ఆ తరువాత ఆ దేశం లోని పారిశ్రామిక వేత్తలు, ప్రతినిధులు, ఉన్నతాధికారులతో నిర్వహించనున్న ఏడు ద్వైపాక్షిక సమావేశాలలో పాల్గొంటారు. ముందుగా కాప్ 28 వరల్డ్ క్లైమేట్ యాక్షన్ సమ్మిట్ కోసం ప్రధాని నరేంద్ర మోడీ, ఇతర ప్రపంచ నేతలతో కలిసి దుబాయ్‌లో సమావేశమయ్యారు.

శుక్రవారం శిఖరాగ్ర సమావేశం ప్రారంభం కాగానే నాయకులు సంప్రదాయ 'కుటుంబ ఫోటో'కి పోజులివ్వడం కనిపించింది. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని మరియు యూరోపియన్ యూనియన్



ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌తో సహా వివిధ ప్రపంచ నాయకులతో ప్రధాని నరేంద్ర మోడీ సంభాషించడం జరిగింది.

ఈ సదస్సులో ప్రసంగిస్తూ 2028లో జరగాల్సిన కాప్33 సదస్సును భారత్‌లో నిర్వహిస్తామని ప్రధాని ప్రతిపాదించారు. ప్రపంచ జనభాలో భారతదేశపు జనాభా 17 శాతం ఉన్నదని, కానీ ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యే కర్బన ఉద్గారాల్లో భారత్ నుంచి విడుదలయ్యేది కేవలం 4 శాతమే అని ప్రధాని చెప్పారు. నేషనల్లీ డిటర్మైండ్ కంట్రిబ్యూషన్ లక్ష్యాల సాధన దిశగా తాము వేగంగా కదులుతున్నామని తెలిపారు. ఇతర దేశాలు కూడా కర్బన ఉద్గారాల విడుదలను తగ్గించుకోవాలని కోరారు.

కాగా యూఏఈతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంటే...




ఇంధన రంగంలో భద్రతతో పాటూ, బలాన్ని కూడా పెంచుకోవచ్చు అని మోడీ పేర్కొన్నారు. అలానే గ్లోబల్ సోలార్ ఫెసిలిటీకి మద్దతు ఇవ్వడం ద్వారా ఒకరికి ఒకరు సపోర్ట్ గా ఉండొచ్చని... భారత్, యూఏఈ ఇరు దేశాలలో సుసంపన్నమైన భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందన్నారు. అలానే తాను యూఏఈలో పర్యటించడం ఇది ఆరవ సారి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బ్రిటన్ రాజు చార్లెస్ III కూడా హాజరయ్యారు. ఈ వాతావరణ సదస్సులో ప్రపంచ నాయకులు, 130 మందికి పైగా దేశాధినేతలు, ప్రభుత్వాలు, పర్యావరణ కార్యకర్తలు దుబాయ్‌లో పాల్గొన్నారు.

## సీఎంను కలవండి.. తమిళనాడు గవర్నర్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశం

**ఢిల్లీ:** రాష్ట్ర అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతికి పంపరాదని తమిళనాడు బిల్లుల వివాదంపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు శుక్రవారంనాడు అభిప్రాయపడింది. బిల్లులపై ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించుకునేందుకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను గవర్నర్ ఆర్ఎన్ రవి కలుసుకోవాలని ఆదేశించింది.



సీజేఐ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పరిడి వాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై తదుపరి విచారణను డిసెంబర్ 11వ తేదీకి వాయిదా వేసింది. "ప్రతిష్టంభనను గవర్నర్ పరిష్కరించడం మంచిదని మేము అభిప్రాయపడుతున్నాం. ముఖ్యమంత్రితో కలిసి సమస్యను గవర్నర్ పరిష్కరిస్తే మేము అభినందిస్తాం. ముఖ్యమంత్రిని గవర్నర్ ఆహ్వానించి ఉభయులూ కూర్చుని పరిష్కరించుకోవాలి" అని ధర్మాసనం తెలిపింది. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన 12 బిల్లుల్లో 10 బిల్లులను గవర్నర్ ఈనెల మొదట్లో వెనక్కి పంపారు. ఈ బిల్లులు 2022 నుంచి పెండింగ్‌లో ఉన్నారు. బిల్లులను వెనక్కి పంపడానికి కారణాలను గవర్నర్ ప్రస్తావించలేదు. దీంతో తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ ప్రత్యేక సమావేశానికి పిలుపుచ్చారు. దీంతో అసెంబ్లీ రెండోసారి ఆ బిల్లులకు ఆమోదం తెలిపింది. 12 బిల్లులకు ఆమోదం తెలిపే ప్రక్రియలో జరుగుతున్న జాప్యంపై తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇటీవల కేంద్రాన్ని కూడా సమాధానం కోరింది. కోర్టులను పార్టీలు ఆశ్రయించే వరకూ గవర్నర్ ఎందుకు వేచిచూడాలని కూడా అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. కాగా, శుక్రవారం విచారణ సందర్భంగా ధర్మాసనం రాజ్యాంగంలోని 200వ అధికరణను ప్రస్తావిస్తూ, అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపరాదని తెలిపింది. పెండింగ్ బిల్లులతో సహా అనేక అంశాలపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌కు, గవర్నర్‌కు మధ్య ఇటీవల కాలంలో విభేదాలు ముదురుతున్నాయి.

## బెంగళూర్‌లోని 44 పాఠశాలలకు బాంబు బెదిరింపులు

- వణికిపోయిన విద్యార్థులు, తల్లిదండ్రులు

**బెంగళూరు:** కర్ణాటక రాజధాని బెంగళూరు లోని పదుల సంఖ్యలో పాఠశాలలకు శుక్రవారం ఉదయం బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. గుర్తుతెలియని ఒక ఈ మెయిల్ అడ్రస్ నుంచి ఈ బెదిరింపులు వచ్చాయని పోలీసులు తెలిపారు. పాఠశాలల్లోనే బాంబులు పెట్టామని సదరు ఈ మెయిళ్లలో పేర్కొనడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వణికిపోయారు.




నేటి ఉదయం తొలుత ఏడు ప్రైవేటు స్కూళ్లకు ఈ బెదిరింపు మెయిళ్లు రాగా... ఆ తర్వాత కొద్దిసేపటికే మరికొన్ని విద్యాసంస్థలకు అదే తరహాలో బెదిరింపులు వచ్చాయి. తొలుత ఆ సంఖ్య 15 అని ఉండగా... తర్వాత 44కు చేరింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు... ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను పాఠశాలలను నుంచి బయటకు పంపించారు. తర్వాత వారు బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. వైట్‌ఫీల్డ్, కొరమంగళ్ళ బసవేశ్వరనగర్, యెళహంక, సదాశివనగర్‌లోని పాఠశాలలకు ఈ బెదిరింపులు వచ్చాయి. ఒక స్కూల్ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాసానికి అతి సమీపంలోని పాఠశాలకు కూడా ఈ మెయిల్ రాగా... ఆయన స్వయంగా అక్కడకు వెళ్లి దానిని పరిశీలించారు. ఈ క్రమంలో ఒక పాఠశాల విద్యార్థి తల్లిదండ్రులకు అడ్వైజరీ జారీ చేసింది. "ఈ రోజు మన పాఠశాల అనూహ్య పరిస్థితిని ఎదుర్కొంది. గుర్తుతెలియని వర్గాల నుంచి ఒక మెయిల్ వచ్చింది. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని... తక్షణమే వారిని ఇళ్లకు పంపివేయాలని నిర్ణయించుకున్నాం' అని పేర్కొంది. గత ఏడాది కూడా బెంగళూరులోని ఏడు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. అయితే, తర్వాత అవి నకిలీ బెదిరింపులని తేలింది. ప్రస్తుత బెదిరింపులపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇవి కూడా నకిలీ బెదిరింపులే అయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, ఈ మెయిళ్లు పంపిన వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు బెదిరింపులు వచ్చిన పాఠశాలల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తోంది.

## టీ20 సిరీస్ భారత్ కైవసం

ఆసీస్‌పై 3-1తేడాతో విజయం




రాయ్‌పూర్: ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. రాయ్‌పూర్ వేదికగా జరిగిన నాలుగో టీ20లో భారత్ 20 పరుగుల తేడాతో విజయం సాధించడంతో 3-1తేడాతో సిరీస్‌ను చేజిక్కించుకుంది. దీంతో చివరి మ్యాచ్ ఫలితం నామమాత్రం కానుంది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 174 పరుగులు మాత్రమే చేయగలిగినప్పటికీ బౌలర్లు రాణించడంతో ఆసీస్‌ను 154 పరుగులకే కట్టడి చేసింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో ట్రావిస్ హెడ్(31), మాథ్యూ వేడ్(36 నాటౌట్) మాత్రమే కొంతమేరకు రాణించారు. భారత్ బౌలర్లలో అక్షర్ పటేల్ మూడు వికెట్లు తీయగా..దీపక్ చాహర్‌కు రెండు వికెట్లు, అవేశ్‌ఖాన్, రవిబిష్ణోయ్‌కు తలా వికెట్ లభించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా ముందు 175 పరుగుల మార్క్ నిలిచింది. రింకూ సింగ్ (46), జైశ్వాల్ (37), జితేష్ శర్మ (35), గైక్వాడ్ (32) రాణించారు. సూర్యకుమార్ (1), శ్రేయాస్ అయ్యర్ (8), అక్షర్ పటేల్ (0) విఫలం చెందారు. తొలి వికెట్‌కు గైక్వాడ్, జైశ్వాల్ 50 పరుగులు జోడించినా ఆ తర్వాత వరుస విరామాల్లో టీమిండియా వికెట్లు కోల్పోయింది. ఆస్ట్రేలియా బౌలర్లలో బెన్ ద్వార్షిస్ 3 వికెట్లు పడగొట్టగా.. జాసన్ బెరన్ డార్ఫ్, తన్వీర్ సంఘా తలో రెండు వికెట్లు సాధించారు. అరోన్ హార్డీ ఒక వికెట్ తీశాడు. మరోవైపు నాలుగో టీ20లో టీమిండియా ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో 32 పరుగులు చేసిన అతడు టీ20ల్లో భారత్ తరఫున అత్యంత వేగంగా 4వేల పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. 116 ఇన్నింగ్స్‌లలో రుతురాజ్ ఈ ఘనత సాధించాడు. ఈ జాబితాలో అతడి తర్వాత కేఎల్ రాహుల్ ఉన్నాడు. కేఎల్ రాహుల్ 117 ఇన్నింగ్స్‌లలో 4వేల పరుగులు సాధించాడు. ఓవరాల్‌గా చూసుకుంటే వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం క్రిస్ గేల్ టాప్‌లో కొనసాగుతున్నాడు. అతడు కేవలం 107 ఇన్నింగ్స్‌లలోనే 4వేల పరుగుల మార్క్ అందుకున్నాడు.

## 10,12 తరగతుల పరీక్షా ఫలితాల్లో ఎటువంటి డివిజన్లు ప్రకటించం : సిబిఎస్ఇ

**ఢిల్లీ :** 10, 12 తరగతుల పరీక్ష ఫలితాలకు సంబంధించి సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సిబిఎస్ఇ) కీలక ప్రకటన వెలువరించింది. 10, 12వ తరగతి పరీక్షల ఫలితాల్లో భాగంగా ఎటువంటి డివిజన్లు /డిస్టింక్షన్ ప్రకటించబోమని తేల్చిచెప్పింది. మార్కుల శాతాన్ని కూడా పేర్కొనమని స్పష్టంచేసింది. ఒకవేళ ఐదు కంటే ఎక్కువ సబ్జెక్టులను ఎంచుకున్న విద్యార్థుల




విషయంలో కూడా.. వారు తర్వాత చేరాలనుకున్న ఉన్నత విద్యాసంస్థలు/కంపెనీలే వాటిలో ఉత్తమ పరిగణనలోకి తీసుకొని నిర్ణయం వెలువరిస్తాయని పేర్కొంది. ప్రస్తుతం సీబీఎస్ఈ మార్కులు, గ్రేడ్‌లు మాత్రమే ఇస్తున్న విషయం తెలిసిందే.

బోర్డు పరీక్షల్లో మార్కుల శాతాన్ని గణించే విధానం గురించి తెలియజేయాలంటూ కొందరు విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై సీబీఎస్ఈ పైవిధంగా స్పందించింది. "ఫలితాల్లో భాగంగా ఎటువంటి డివిజన్, డిస్టింక్షన్ లేదా మార్కుల శాతాన్ని ప్రకటించం. ఒకవేళ విద్యార్థి ఐదు కంటే ఎక్కువ సబ్జెక్టులను ఎంచుకున్నట్లయితే.. వాటిలో ఐదు ఉత్తమ సబ్జెక్టులను గుర్తించడం పై సదరు ఇన్‌స్టిట్యూట్ లేదా నియామక సంస్థ నిర్ణయం తీసుకోవచ్చు' అని సీబీఎస్ఈ ఎగ్జామినేషన్ కంట్రోలర్ సన్యమ్ భరద్వాజ్ పేర్కొన్నారు. మార్కుల శాతాన్ని లెక్కించడం, ప్రకటించడం లేదా వెల్లడించడం వంటివి బోర్డు చేయదని భరద్వాజ్ స్పష్టం చేశారు. ఉన్నత విద్య లేదా ఉద్యోగ సమయంలో ఒకవేళ మార్కుల శాతం అవసరమైతే సదరు ఇన్‌స్టిట్యూట్/ నియామక సంస్థ వాటిని గణించుకోవచ్చన్నారు. ఇక మెరిట్‌లిస్ట్‌ను ప్రకటించే విధానానికి బోర్డు గతంలోనే స్వస్తి చెప్పిన విషయం తెలిసిందే.

## ఇరాక్‌లో బాంబు దాడి

**10 మంది మృతి.. 14 మందికి గాయాలు**



ఇరాక్‌లోని తూర్పు దియాలా ప్రావిన్స్‌లో బాంబు దాడి జరిగింది. ఈ ఘటన స్థానిక ఎంపీ బంధులవులను లక్ష్యంగా జరిగినట్లు అధికారులు తెలిపారు. గురువారం సాయంత్రం రోడ్డు పక్కన బాంబులు పేల్లి వాహనంపై కాల్పులు జరపడంతో కనీసం 10 మంది మృతి చెందగా.. 14 మంది గాయపడినట్లు భద్రతా వర్గాలు తెలిపాయి.

అమ్రానియా పట్టణానికి సమీపంలో ఈ దాడి జరిగింది. ఏంపీ బందువులు పయనిస్తున్న వాహనంపై గుర్తు తెలియని వ్యక్తుఉల బాంబులు దాడి చేశారు. అనంతరం స్నైపర్ తుపాకులతో కాల్పులు జరిపారు. రెండు రోడ్డుపక్కన బాంబులు పేల్చడంతో అనేక మంది ప్రయాణిస్తున్న వాహనాన్ని ధ్వంసం చేయడంతో ప్రారంభమైందని ఆ వర్గాలు తెలిపాయి. సహాయం కోసం సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానికుల... స్నిపర్ కాల్పులతో లక్ష్యంగా చేసుకున్నారని వర్గాలు తెలిపాయి. ఈ ప్రాంతంలో కర్ఫ్యూ విధించినట్లు భద్రతా బలగాలు ప్రకటించాయి. దుండగుల కోసం గాలిస్తున్నారు.

## శ్రీలంకలో అల్పపీడనం.. రెడ్ అలర్ట్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా శ్రీలంక వాతావరణ శాఖ శుక్రవారం రెడ్ అలర్ట్ ప్రకటించింది. నైరుతి బంగాళాఖాతంలోని లోతైన, సముద్ర ప్రాంతాల్లో అల్పపీడనంగా మారినందున బలమైన గాలులు, సముద్రాలు అల్లకల్లోలంగా ఉండటుంది. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని వాతా వరణ శాఖ హెచ్చరించింది. డిసెంబరు 3 నాటికి వాతావరణ పరిస్థితులు తుఫానుగా మారనున్నాయని ఆ శాఖ తెలిపింది. ముందుజాగ్రత్త చర్యగా, నావికాదళం, మత్స్యకార సంఘాలు రాబోయే 48 గంటల పాటు తీరం వెంబడి సముద్ర ప్రాంతాలకు వెళ్లవద్దని హెచ్చరించింది. ఇప్పటికే సముద్రంలో మత్స్యకారులు వెంటనే తిరిగి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరింది.

## భారత్‌కు సీఐఏను పంపిన అమెరికా



గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర పన్నారని అమెరికా అభియోగాలు.. దర్యాప్తు చేస్తున అమెరికా నిఘా సీఐఏ భారత్‌కు వచ్చి దర్యాప్తు చేసినట్లు అంతర్జాతీయ వార్తా సంస్థ తాజాగా వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడి ఆదేశాల మేరకు సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ) చీఫ్ విలియం బర్న్స్ ఆగస్టులో భారత్‌కు వచ్చినట్లు పేర్కొంది. పన్నూ హత్యకు ఓ భారతీయుడు కుట్ర చేస్తున్నాడని అమెరికా వర్గాలు గుర్తించిన తర్వాతే బర్న్స్ పర్యటన జరిగిందని తెలిపింది. పన్నూ హత్యకు జరిగిన కుట్రపై విచారణ అవసరమని.. అందుకు భారత్ సహకరించాలని ఆయన కోరినట్లు తెలిపింది. భవిష్యత్లో ఇలాంటివి పునరావృతం కాకుండా భారత్ నుంచి అమెరికా స్పష్టమైన హామీ కోరినట్లు తెలిపింది.

# కాల్పుల విరమణను ఉల్లంఘించిన హమాస్

హమాస్ టెర్రర్ గ్రూప్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి, ఇజ్రాయెల్‌పైకి రాకెట్‌లు పెల్చిందని, ఉదయం 7 గంటలకు విడుదల చేయాలనుకున్న బందీల జాబితాను అందించడంలో విఫలమైందని అరోపిస్తు వారం రోజుల సంధి తర్వాత ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ శుక్రవారం గాజా స్ట్రిప్‌లో తిరిగి సైనిక దాడిని ప్రారంభించినట్లు ఇజ్రాయెల్ ఆర్మీ తెలిపింది.

ఖతార్, ఈజిప్టు వంటి దేశాల దౌత్య యత్నాలతో ఇరువర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. తొలుత నాలుగు రోజుల పాటు కాల్పుల విరమణ చేపట్టేందుకు ఇజ్రాయెల్ సమ్మతించింది. నవంబరు 24న ఈ ఒప్పందం అమల్లోకి రాగా.. ఆ తర్వాత దీన్ని మరో రెండు సార్లు పొడిగించారు. ప్రతిస్పందనగా, ఐడిఎఫ్ పోరాటం ఆగిపోయిన ఏడు రోజుల తర్వాత పోరాటాన్ని పునరుద్ధరిస్తోందని, ఈ సమయంలో 210 మంది పాలస్తీనా ఖైదీలకు బదులుగా 81 మంది ఇజ్రాయిలీలు, 23 మంది థాయ్ జాతీయులు, 1 ఫిలిపినోతో సహా 105 మంది పౌరులు గాజాలోని హమాస్ బందిఖానా నుండి విడుదల చేశారు. బందీలుగా ఉన్న మహిళలందరినీ విడుదల చేయాల్సిన బాధ్యతను నెరవేర్చలేదు, ఇజ్రాయెల్‌పై రాకెట్లను ప్రయోగించింది.

దీనిపై ఇటు ఇజ్రాయెల్ గానీ, అటు హమాస్ గానీ ఎలాంటి ప్రకటన చేయలేదు. మరోవైపు.. హమాస్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని



ఉల్లంఘించిందని ఇజ్రాయెల్ మిలిటరీ ఆరోపించింది. ఒప్పందం సమయంలో గాజా నుంచి తమపైకి రాకెట్లు ప్రయోగించిందని పేర్కొంది. మరోవైపు, సంధి ముగియడంతో గాజాలో ఇజ్రాయెల్ మళ్లీ భూతల దాడులు మొదలు పెట్టింది. ఉత్తర గాజాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం బాంబు పేలుడు, కాల్పుల చప్పుళ్లు వినిపించాయని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

# చైనా నుంచి అమెరికాకు సోకిన వింత వ్యాధి..



అమెరికాలోని ఒహియోలో పెద్ద సంఖ్యలో పిల్లలు మిస్టీరియస్ న్యుమోనియాతో బాధప డుతున్నారు. ఇదే వ్యాధి మిస్టీరియస్ న్యుమో నియా చైనాలో కూడా గరిష్ట స్థాయిలో ఉంది. ఈ వ్యాధితో చిన్నారులు పెద్ద ఎత్తున ఆసుపత్రి పాలవుతున్నారు. అమెరికాలోని కొత్తరకం న్యూమోనియా కేసులు నమోదు కావడం ఆందోళనకు గురిచేస్తోంది. ఒహియో రాష్ట్రంలోని పెద్ద సంఖ్యలో పిల్లలు మిస్టీరి యస్ న్యుమోనియాతో బాధపడుతున్నారు. అధిక సంఖ్యలో బాధితులు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. దీంతో ఒహియోలో చైనా న్యుమోనియా వ్యాప్తి చెందినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.


వారెన్ కౌంటీ ఆరోగ్య అధికారుల ప్రకారం.. ఆగస్టు నుంచి వైట్ లంగ్ సిండ్రోమ్‌గా పిలిచే ఈ వింత వ్యాధికి సంబంధించి 3 నుంచి 14 ఏళ్లలోపు పిల్లల్లో 142 కేసులు నమోదయ్యాయి. ఓహియోలో ఈ సంఖ్య సగటు కంటే ఎక్కువగా ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో పీడియాట్రిక్ న్యుమోనియా కేసులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ఈ వైరస్ సోకిన పిల్లల సగటు వయస్సు ఎనిమిదేళ్లు ఉన్నట్లు ఆరోగ్య శాఖ తాజా నివేదిక పేర్కొంది.

ఈ వ్యాధి మరో కోవిడ్ అవుతుందేమోనని భయంగా ఉందంటున్నారు. ఇది కొత్త శ్వాసకోశ వ్యాధి మాత్రం కాదని ఒహియో చెబుతున్నారు. ఒకే సమయంలో బహుళ వైరస్‌ల వ్యాప్తి వల్ల వైట్ లంగ్ సింద్రోమ్‌కు కారణమవుతున్నట్లు అభిప్రాయపడ్డారు. సగటున 8 మంది రోగుల్లో 3 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు మైకోప్లాస్మా న్యుమోనియాతో బాధపడుతున్నారు. ఈ వ్యాధి సోకిన పిల్లల్లో జ్వరం, దగ్గు, అలసట వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. నెదర్లాండ్స్, డెన్మార్క్‌లలో కూడా న్యుమోనియా కేసులు పెరుగుతున్నట్లు తెలిపారు. దీంతో అన్ని దేశాలకు వెంటనే అలర్ట్ నోట్స్ పంపింది. అన్ని దేశాల వారు వెంటనే జాగ్రత్తలు తప్పనిసరి అని అంటున్నారు.

# ఎక్కువ మంది పిల్లల్ని కనండి..

**రష్యా మహిళలకు పుతిన్ విజ్ఞప్తి**

మాస్కో: రష్యా మహిళలకు ఆ దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళలు ఎనిమిది అంతకంటే ఎక్కువ మంది పిల్లల్ని కని, పెద్ద కుటుంబాలుగా విస్తరించాలని కోరారు. కొద్దిరోజుల క్రితం రష్యా రాజధాని మాస్కోలో జరిగిన 'వరల్డ్ రష్యన్ పీపుల్' కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ... 1990 నుంచి రష్యాలో జననాల రేటు పడిపోయిందని, ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి సుమారు మూడు లక్షలకు పైగా ప్రాణనష్టం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో రష్యా జనాభాను పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలని దేశ మహిళలను కోరారు. "పాత తరంవారు నలుగురు, ఐదుగురు పిల్లల్ని కనడం వల్లనే మన సమాజం బలంగా ఉంది. మన అమ్మమ్మలు, నానమ్మలకు ఎనిమిది మంది పిల్లలు ఉండేవారనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఈ సంప్రదాయాన్ని మనం కాపాడుకుందాం. పెద్ద కుంటుంబాలుగా ఉండటం అనేది దేశంలో ప్రామాణికంగా మారాలి. కుటుంబం అనేది కేవలం సమాజానికి పునాది మాత్రమే కాదు... ఆధ్యాత్మికతకు, నైతికతకు నిదర్శనం. భవిష్యత్తు తరాలు రష్యా జనాభాను పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. ఇది ప్రపంచంలో రష్యాని బలోపేతం చేస్తుంది" అని పుతిన్ తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇరువైపులా సుమారు లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని బ్రిటన్ రక్షణ మంత్రిత్వ శాఖ అంచనా




వేస్తోంది. సుమారు ఎనిమిది నుంచి తొమ్మిది లక్షల మంది సాధారణ పౌరులు దేశం వీడి ఉంటారని 'రష్యా పాలసీ గ్రూప్' తెలిపింది. మరోవైపు ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా పలు పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షల కారణంగా రష్యా తీవ్రమైన కార్మికుల కొరతను ఎదుర్కొంటోంది. ఇది ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనానికి కారణమవుతోందని అంతర్జాతీయ ఆర్థిక రంగ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# జర్మనీ అధ్యక్షుడికి చేదు అనుభవం

దోహా: విదేశీ పర్యటనలకు వచ్చే అయ్యా దేశాల అధినేతలకు వారి స్థాయి ప్రకారం ప్రొటోకాల్ స్వాగతం ఉంటుంది. ఇందుకోసం ముందస్తు ఏర్పాట్లు ఉంటాయి. అయితే ఇటీవల ఖతార్ పర్యటనకు వెళ్లిన జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ స్టీన్‌మీర్‌కు ఇదే విషయంలో చేదు అనుభవం ఎదురైంది. దానికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇటీవల జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ ఖతార్ రాజధాని దోహాకు వెళ్లారు. అయితే, ఆ సమయంలో విమానం వద్ద ఆయన్ను ఆహ్వానించేందుకు ఖతార్ అధికారులు ఎవరూ లేరని మీడియా కథనాలు వెలువడ్డాయి. దాంతో వాల్టర్ విమానం డోర్ వద్దే ఆగిపోయారు. అర్ధగంట పాటు చేతులుకట్టుకొని అక్కడే నిల్చుండి పోయారు. అయితే అప్పటికే అక్కడ ఖతార్‌లోని జర్మనీ దౌత్యవేత్తతో పాటు గౌరవ వందనం ఇవ్వడానికి సిబ్బంది సిద్ధంగానే ఉన్నప్పటికీ ఈ పరిస్థితి ఎదురైంది. ఖతార్ విదేశాంగ శాఖకు చెందిన మంత్రి ఒకరు వచ్చే వరకు జర్మనీ అధినేత ముందడుగు వేయలేదు. దీని తర్వాత కూడా అనుకున్న సమయానికే వాల్టర్... ఖతార్ పాలకుడు షేక్ తమీమ్ బిన్ హమాద్ అల్ థనీతో భేటీ అయ్యారు. కేవలం మూడుగంటల పాటు జరిగిన ఈ పర్యటనలో ఆయన హమాస్ చెరలో ఉన్న జర్మనీ పౌరుల విడుదల గురించి ప్రధానంగా చర్చించారు. వారి విడుదలకు ఖతార్ తనవంతు కృషి చేస్తుందని అనుకుంటున్నాను. క్లిష్టమైన చర్చల సమయంలో...ఎవరూ హామీలు ఇవ్వలేరు' అని భేటీ అనంతరం మీడియాతో అన్నారు. అక్టోబర్ 1వ తేదీన హమాస్ ఇజ్రాయెల్‌పై దాడిజరిపి 40 మందిని బందీలుగా తీసుకెళ్లింది. వారిలో ఇజ్రాయెల్ వాసులతో పాటు విదేశీయులు కూడా ఉన్నారు.



గాజాలో ఇజ్రాయెల్ కాల్పులు విరమణ, బందీల విడుదలకు ఖతార్ రెండు వర్గాల మధ్యవర్తిత్వం చేస్తోంది. ఈ క్రమంలో తమ దేశీయులు విడిపించుకునేందుకు బుధవారం వాల్టర్ ఖతార్ వచ్చారు. అయితే, ప్రస్తుత పరిణామం షెడ్యూల్ లోపం వల్లా...? లేక ఉద్దేశపూర్వకమా...? అనేది


శ్రీవారి అనుగ్రహం.... ప్రజల ఆశీర్వాదం....
రాబోయే రోజుల్లో రాష్ట్రానికి అంతా మంచే జరుగుతుంది.
THINK TANK